

RNI NO:TELTEL/ 2023/89546

సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 194 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 22 నవంబర్ 2025 | వెల : 4/-




### ఓముందు నుయ్యి వెనుక గొయ్యి...

- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హతా పిటిషన్లపై విచారణ ముగిసే దశలో ఉంది
- ఎనిమిది మంది ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తి
- దానం నాగేందర్, కడియం శ్రీహరిలుక తాజాగా నోటీసులు జారీ

# కాంగ్రెస్ కిం కర్తవ్యం

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హతా పిటిషన్లపై విచారణ ముగిసే దశలో ఉంది. సుప్రీం కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేయడంతో విచారణ వేగం పెంచారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తి అయింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలుక తాజాగా నోటీసులు జారీ చేశారు. వీరిద్దరి విషయం పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. ఈ ఇద్దరూ పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. పార్టీ మారలేదని పిటిషన్లు తిరస్కరించడానికి అవకాశం లేకుండా పోయింది. 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేపై 'అంటీ-డిఫెక్షన్ లా' కింద అనర్హతా పిటిషన్లు దాఖలు చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం, పార్టీ విప్ ధిక్కరించి మరో పార్టీలోకి చేరితే అనర్హతా వేటు వేయాలి. సుప్రీం కోర్టు జులై 31, 2025న స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోమని ఆదేశించింది. అయితే, స్పీకర్ ఇంకా సమయంకోరారు. బీఆర్ఎస్ మళ్లీ సుప్రీంకోర్టులో ధిక్కరణ పిటిషన్ - మిగతా3లో



## ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు

- కర్ణాటక సీఎం మార్పు అంశం...
- కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్
- గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు

# 25న కేబినెట్



- రాష్ట్ర క్యాబినెట్ ఈ నెల 25 ప్రత్యేక సమావేశం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- విద్యుత్ సంస్థలు
- గ్రామపంచాయతీ ఎన్నికలు, పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు
- యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటులతో పాటు ఇతర అంశాలపై నిర్ణయం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది
- వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ భేటీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడానికి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25న కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలు, బీసీలకు 42% కోటా విషయంలో చట్టపరమైన సవాళ్లు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి వంటి కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర సెక్రటేరియట్‌లో జరగనుంది. ఈ నెల 26న గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలకు మొదటి నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. - మిగతా3లో




## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ
- పోలీసు శాఖలో ప్రధాన విభాగాలకు కొత్త సారథుల నియామకం
- చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ బాధ్యతలు

హైదరాబాద్

తెలంగాణలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ బదిలీలలో భాగంగా పోలీసు శాఖలోని ప్రధాన విభాగాలకు కొత్త సారథులను నియమించింది. - మిగతా3లో

## రేవంత్ ముఠా హవా

- 9300 ఎకరాల కుంభకోణం: కేటీఆర్
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం ఉందా
- నాలుగు లక్షల కోట్ల విలువ చేసే భూమిని కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ ముఠా ప్రయత్నిస్తోంది
- 'రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోంది.



హైదరాబాద్

తెలంగాణలో భూకుంభకోణం జరుగుతోందని ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. నాలుగు లక్షల కోట్ల విలువ చేసే భూమిని కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ ముఠా ప్రయత్నిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే, ఫార్ములా ఈ - మిగతా3లో

## చొరబాటుదారులకు కొన్ని పార్టీల అండ..

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి
- చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం
- ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉంది



## ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం

- సేలం ర్యాలీకి అనుమతి ఇవ్వని పోలీసులు
- ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేం
- భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి



## తేజస్ యుద్ధ విమానం క్రాష్

- పైలట్ మృతి చెందినట్లు ప్రకటించిన ఐఏఎఫ్
- దుబాయ్ ఎయిర్ షోలో కుప్పకూలిన తేజస్ యుద్ధ విమానం
- ప్రదర్శన ఇస్తుండగా జరిగిన ప్రమాదంలో పైలట్ మృతి
- ఘటనను అధికారికంగా ధ్రువీకరించిన భారత వాయుసేన
- ప్రమాద కారణాలపై విచారణకు ఆదేశం
- తేజస్ విమానానికి ఇది రెండో ప్రమాదం



# ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు



కర్నాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్ల తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా**

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్‌దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

**స్పందించిన సిద్ధరామయ్య**

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

**డీకే శివకుమార్‌కు ఏమైంది?**

డీకే శివకుమార్.. కర్ణాటక డిప్యూటీ సీఎంగా ఉన్నారు. అయితే గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం మిగతా రెండున్నరేళ్లు డీకే శివకుమార్ సీఎం పదవి చేపట్టాలి. అయితే ఇప్పుడు డీకే స్వరం మారింది. మొత్తం ఐదేళ్లు సిద్ధరామయ్యనే సీఎంగా ఉంటారని అన్నారు. తనకు 140 ఎమ్మెల్యేల మద్దతు ఉందని అంటూనే సిద్ధరామయ్యనే మిగతా కాలం కూడా సీఎంగా కొనసాగుతారని స్పష్టం చేశారు. తామంతా సిద్ధరామయ్యకు సహకరిస్తామని తెలిపారు. డీకే. మిగతా కాలం కూడా తాను సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య అడిగారని, అందుకు తాను కూడా సానుకూలంగానే ఉన్నట్లు తెలిపారు. ఇక క్యాబినెట్‌ను కూడా సిద్ధరామయ్యే విస్తరించే అవకాశం ఉందన్నారు. చాలామందికి మంత్రులుగా చేయడానికి మొగ్గు చూపుతున్నారని, ఆ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణ అనేది ఆయనే చూసుకుంటారన్నారు. క్యాబినెట్‌ను మొత్తం మార్చాలని హైకమాండ్ నిర్ణయం తీసుకుంటే అదే జరుగుతుందన్నారు. ఇక్కడ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే ఉంటుంది. హైకమాండ్ ఫైనల్‌గా ఏం ఖరారు చేస్తుందో అదే జరుగుతుంది.

**గ్రూప్‌లు కట్టడం నా రక్తంలో లేదు**

'నాకు మొత్తం 140 ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కానీ నాకు గ్రూప్‌లు కట్టడం చేతకాదు. అది నా రక్తంలోనే లేదు' అని అన్నారు. ఇక ఖర్గేను ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ఎమ్మెల్యేలు కలవడంపై కూడా డీకే స్పందించారు. ' ఖర్గే సాబ్‌ను కలవడం అనేది ప్రతీ ఎమ్మెల్యేకు ఉన్న హక్కే. సీఎంను ఎలా కలుస్తామో.. ఖర్గే జీని కూడా అలాగే కలుస్తాం. ఢిల్లీకి వెళుతూ ఉంటాం. కలుస్తూ ఉంటాం. అది వారి హక్కు. నేనేమీ ఎవర్నీ తీసుకెళ్లి కలవను. కొంతమంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి ఖర్గేను కలిశారు. అది వారి హక్కు. ఇందులో నేను చెప్పేదేముంది' అని మీడియాను ఎదురు ప్రశ్నించారు.

**డీకేకు ఏమైంది?**

గత కొంతకాలంగా కాంగ్రెస్ హైకమాండ్ దగ్గర నడుస్తున్న చర్చ. కర్ణాటక తదుపరి సీఎం ఎవరు అనేది. ముందస్తు ఒప్పందం ప్రకారం.. సిద్ధరామయ్య రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్నారు. అయితే తదుపరి సీఎంగా డీకే శివకుమార్‌కు ఇవ్వాలి. కానీ ఇప్పుడు మొత్తం మారిపోయింది.. మిగతా రెండున్నరేళ్లు సిద్ధరామయ్యే సీఎంగా ఉంటారని, తాము అంతా కలిసి ఆయనకు సహకారం అందిస్తామని డీకేనే చెప్పారు. అంటే ఇది హైకమాండ్ చెప్పిందా అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తింది. ఇటీవల తదుపరి కర్ణాటక సీఎంగా రాష్ట్ర ప్రజా పనుల వ్యవహారాల శాఖ మంత్రి (పీడబ్ల్యుడీ) సతీష్ జార్కిహోళికే ఉన్నాయని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య ఓ బాంబు పేల్చారు. దాంతో కర్ణాటక కాంగ్రెస్‌లో గ్రూప్‌లు ఉన్న సంగతి బయటపడింది. దీన్ని పసిగట్టిన హైకమాండ్.. సీఎంను మార్చకపోవడమనే ఉత్తమం అని భావించి ఉండాలి. డీకే వ్యాఖ్యలు కూడా అలానే ఉన్నాయి. తనకు ఎమ్మెల్యేల మద్దతు ఉన్నప్పటికీ, గ్రూప్‌లు కట్టడం తన రక్తంలో లేదంటూ స్పష్టం చేశారు. అదే సమయంలో సిద్ధరామయ్యే సీఎంగా ఐదేళ్లు కొనసాగుతారన్నారు. దాంతో కర్ణాటక సీఎం మార్పు ప్రచారానికి తెర పడింది. హైకమాండ్ బుజ్జగించడంతోనే డీకే శివకుమార్ వెనక్కు తగ్గారనే ప్రచారం మొదలైంది.

**సీఎంగా నేనే ఉంటా: సిద్ధరామయ్య**

ఇక కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సైతం సీఎం మార్పు అంశంపై స్పందించారు. సీఎం మార్పు అనేది ఉండదని, మిగతా ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఫలితంగా సతీష్ జార్కిహోళి కథ పక్కకు వెళ్లిపోయింది. తన వర్గంలోని సతీష్ జార్కిహోళికి సీఎం పదవిని మిగతా కాలం అప్పచెబితే బాగుంటుందని సిద్ధరామయ్య వర్గం భావించినా అది కర్ణాటక కాంగ్రెస్‌లో మరింత కాక పుట్టించే అవకాశం ఉండటంతో సిద్ధరామయ్యనే సీఎంగా కొనసాగిస్తే బాగుంటుందనే కచ్చితమైన అభిప్రాయానికి వచ్చిన తర్వాతే హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఢిల్లీ బాంబుపేలుళ్లకు హమాస్‌తో లింకులు?



ఢిల్లీ ఎర్రకోట బాంబుదాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులో ఉగ్రవాదుల కుట్రకోణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలోని లాకర్లను ఆయుధాలు, ఇతర మందుగుండు సామాగ్రిని భద్రపరిచేందుకు టెర్రరిస్టులు ప్లాన్ చేసినట్లుగా ఎన్ఐఏ విచారణలో తేలింది. సరిగ్గా గాజాలో హమాస్ ఈ విధంగానే జరిగిందని ఒక వేళ ఈ ఉగ్రవాదులకు హమాస్‌తో లింకులున్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేస్తుంది. ఆసుపత్రులంటే ఎంతో మందికి ప్రాణాలు పోసే దేవాలయాలు. అటువంటి వైద్యశాలలను ఉగ్రవాదులు సంఘ విద్రోహ చర్యలకు కేంద్రస్థానంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఎర్రకోట బాంబు దాడిలో అరెస్టైన మహమ్మద్ షకీల్ జమ్మూకశ్మీర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తారు. అతను అరెస్టైన అనంతరం షకీల్ విధులు నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఐఏ బలగాలు సోదాలు చేశాయి. ఆ ఆసుపత్రి లాకర్‌లో ఒక ఏకే-47 మిషన్ గన్‌తో పాటు మందుగుండు సామాగ్రి లభ్యమయ్యాయి. ఈ విషయంపై మరింత లోతుగా ఎన్ఐఏ విచారణ చేపట్టింది. దీంతో అనంత్ నాగ్, బారాముల్లా, బుద్గాం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆయుధాలు నిల్వ చేయాలని టెర్రరిస్టులు ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ విచారణలో తేలింది. ఆసుపత్రులలో మారణాయుధాలు దాచిపెడితే ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశ్యంతో ఈ ప్లాన్ చేసినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి ప్రణాళిక గాజాలో హమాస్ చేసిందని దానిని వీరు కాపీకొట్టారా లేదా ఆ ఉగ్రవాద సంస్థతో ఇక్కడి ఉగ్రవాదులకు సంబంధాలున్నాయా అనే కోణంలో ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. గాజాలో హమాస్ అల్ షిఫా అనే ఆసుపత్రి కింద తన స్థావరాన్ని నిర్మించింది. దీనిని ఇజ్రాయిల్ సైన్యాలు గుర్తించగా అందులో పెద్దఎత్తున ఆయుధాలు బయటపడ్డాయి.ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లోనూ ఉగ్రవాదులు ఆసుపత్రులను ఆయుధాలు దాచడానికి వాడాలని ప్రయత్నించడంతో ఎన్ఐఏ వారి సంబంధాలపై అనుమానం వ్యక్తం చేస్తుంది.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాదు.. అయినా మంత్రి!

**పట్నా:** ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నితీశ్ కుమార్ ఎవరూ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఎన్నిక కాని యువకుడితో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఫార్మల్ షర్ట్, జీన్స్ పాంట్ ధరించిన యువకుడు మంత్రిగా ప్రమాణం చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆ యువకుడు ఎవరనే ఆసక్తి అందరిలో నెలకొంది. అతడి పేరు దీపక్ ప్రకాశ్ రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహ కుమారుడు. విదేశాల్లో చదువుకుని వచ్చిన అతడికి అనూహ్యంగా మంత్రి పదవి దక్కడం చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలల్లో అతడు చట్టసభకు ఎన్నిక కావాల్సి ఉంటుంది. ఆయనను ఆర్ఎల్ఎం తరపున ఎమ్మెల్సీని చేస్తారని సమాచారం.

**చక్రం తిప్పిన ఉపేంద్ర**

ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 4 స్థానాల్లో విజయం సాధించింది. ఉపేంద్ర కుష్వాహా సతీమణి స్నేహలత.. ససారాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. నితీశ్ కుమార్ కేబినెట్‌లో ఆర్ఎల్ఎంకు దక్కే ఒక్క పదవి ఆమెకే కట్టబెడతారని ప్రచారం కూడా జరిగింది. అయితే తన వారసుడి రాజకీయ అరంగేట్రం చేయించడానికి ఇదే సరైన సమయమని భావించిన ఉపేంద్ర సేఫ్ గేమ్ ఆడారు. తన కొడుకు దీపక్‌కు నేరుగా కేబినెట్ పదవి దక్కేలా చక్రం తిప్పారు. తన రాజకీయ వారసత్వం కొనసాగేలా దీర్ఘకాల వ్యూహంతో కుమారుడిని అనూహ్యంగా తెరపైకి తెచ్చారు. సామాజిక సమీకరణాలు కూడా దీపక్‌కు కలిసివచ్చాయి.

**చివరి నిమిషంలో తెలిసింది**

మంత్రి పదవి గురించి తనకు కూడా చివరి నిమిషంలో తెలిసిందని దీపక్ తెలిపారు. "నాకు తెలిసినంతవరకు.. మా నాన్న, పార్టీ ముఖ్య నాయకుల మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రమాణ స్వీకారం చేయడానికి కొద్దిసేపటి ముందే నాకు తెలిసి.. ఆశ్చర్యానికి లోనయ్యాను" అని మీడియాతో చెప్పారు. యువత, మహిళల కోసం పనిచేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని ప్రమాణ స్వీకారం తర్వాత అన్నారు. పార్టీ కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, అయితే నితీశ్ కుమార్, అమిత్ షా సానుకూలంగా లేకపోవడంతో వైల్డ్ కార్డ్ ఎంట్రీతో అతడికి మంత్రి దక్కిందన్న ఊహాగానాలు వచ్చాయి. బీటెక్ గ్రాడ్యుయేట్ అయిన 36 ఏళ్ల దీపక్ ఇప్పటివరకు క్రియాశీలక రాజకీయాల్లో లేరు. ససారాం నియోజకవర్గంలో తన తల్లి తరపున ప్రచారం చేసి వెలుగులోకి వచ్చారు.

## తేజస్ యుద్ధ విమానం క్రాష్...




దుబాయ్ ఎయిర్ షోలో ప్రదర్శన ఇస్తుండగా భారత వాయుసేన (%ు%) కు చెందిన తేజస్ యుద్ధ విమానం ప్రమాదానికి గురైందని, ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. పైలట్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, పైలట్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపింది. ప్రమాదానికి గల కారణాలను నిగ్గు తేల్చేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద ఏవియేషన్ ప్రదర్శనల్లో ఒకటైన దుబాయ్ ఎయిర్ షోలో ఏరియల్ డిస్‌ప్లే ఇస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. తేజస్ యుద్ధ విమానానికి సంబంధించి ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం. 2001లో తొలిసారి గాల్లోకి ఎగిరినప్పటి నుంచి సుమారు 23 ఏళ్ల చరిత్రలో మొదటి ప్రమాదం 2024 మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ సమీపంలో జరిగింది. అయితే ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు. తేజస్ 4.5వ తరం, అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో పనిచేయగల మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్. ఇది వైమానిక దాడులు, క్లోజ్ కంబాట్, భూమిపై దాడి వంటి పలు రకాల పాత్రలను సులభంగా నిర్వహించగలదు. ఈ దుర్ఘటనతో దుబాయ్ ఎయిర్ షోలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం



కరూర్ తొక్కిసలాట దుర్ఘటనతో నిలిచిపోయిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రచారం మళ్లీ మొదలుకానుంది. డిసెంబర్ మొదటి వారంలో ప్రచారాన్ని పునరుద్ధరించాలని టీవీకే చీఫ్ విజయ్ నిర్ణయించారు. ఈ మేరకు డిసెంబర్ 4న సేలంలో భారీ ర్యాలీ నిర్వహించతలపెట్టారు.అయితే ఈ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. కార్యక్రమం కోసం సమర్పించిన దరఖాస్తును తిరస్కరించారు. ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేమని పోలీసులు తెలిపారు. పార్టీకి ఇచ్చిన లేఖలో మాత్రం భద్రతాసిబ్బంది లేకపోవడం, ఎంత మంది ప్రజలు హాజరవుతారనే కచ్చితమైన వివరాలు లేకపోవడం వంటి అంశాలను కారణాలుగా పేర్కొన్నారు. భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో టీవీకే ప్రచారాన్ని ప్రత్యామ్నాయ తేదీల్లో నిర్వహించేందుకు అనుమతి కోసం త్వరలోనే దరఖాస్తు చేసుకుంటామని పార్టీ వర్గాలు తెలిపాయి. సేలం తర్వాత ఈరోడ్, కృష్ణగిరి, ధర్మపురి జిల్లాల్లో కూడా విజయ్ ప్రచారం చేయాలని యోచిస్తున్నారు.

## చొరబాటుదారులకు కొన్ని పార్టీల అండ



అక్రమంగా దేశంలోకి వస్తున్న చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై మమతాబెనర్జీ సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే ఆయన నేరుగా మమతా బెనర్జీ పేరును ప్రస్తావించలేదు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో షా పై వ్యాఖ్యలు చేశారు. కాగా, ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతాబెనర్జీ సీఈసీకి లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ చేపట్టారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## హాస్పిటల్ ఎమర్జెన్సీ రూమ్‌లోనే వధువుకు తాళి కట్టిన వరుడు



కొచ్చి: కేరళలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ గది ఓ జంటకు పెళ్లి వేదికగా మారింది. బెడ్‌పై పడుకున్న వధువు మెడలో తాళి కట్టాడు వరుడు. వివరాల్లోకి వెళ్తే.. అలపుజకు చెందిన అవని అనే అమ్మాయి.. తుంబోలికి చెందిన వీఎం షారన్ అనే అబ్బాయి వీపీఎస్ లేక్‌షోర్ ఆస్పత్రి ఎమర్జెన్సీ రూమ్‌లో పెళ్లి చేసుకున్నారు. వాస్తవానికి తుంబోలిలో శుక్రవారం మధ్యాహ్నం ఆ జంట పెళ్లి చేసుకోవాల్సి ఉంది. అయితే బ్రైడల్ మేకప్ కోసం వధువు అవని మరో గ్రామానికి వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఆమె కారు కంట్రోల్ తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ఆ అమ్మాయిని కొట్టాయం మెడికల్ కాలేజీలో చేర్పించారు. వెన్నుపూసకు గాయం కావడంతో వధువు అవనిని ఎర్నాకులం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే పెళ్లి ముహూర్తం మధ్యాహ్నం 12.15 నుంచి 12.30 గా ఫిక్స్ చేశారు. కానీ అవని గాయపడటంతో ఆ ముహూర్తం మిస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే రెండు కుటుంబాలు ఆ మంగళకరమైన ముహూర్తంలోనే పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నాయి. దీంతో డాక్టర్ల అనుమతి తీసుకుని పెళ్లికి ఏర్పాట్లు చేశారు. ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్‌లోనే అవని బెడ్‌పై పడుకొన్నది. ఆమె మెడలో షారన్ తాళి కట్టాడు. అనుకున్న ముహూర్తం ప్రకారమే తాళి కట్టినట్లు డాక్టర్ సుదీష్ కరుణాకరన్ తెలిపారు

## గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు..

## 15 మంది దుర్మరణం

పాకిస్థాన్‌లోని ఓ గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని ఫైసలాబాద్‌లోగల ఓ గమ్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా బాయిలర్ పేలిపోయింది. ఈ పేలుడులో సుమారు 15 మంది మృత్యువాతపడ్డారు. మరికొందరు గాయపడ్డారు. అయితే పేలుడుకుగల కారణాలు ఏమిటనేది ఇంకా తెలియరాలేదు. కాగా మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా పేర్కొంది. పేలుడు అనంతరం ఫ్యాక్టరీ యజమాని పారిపోయాడు. స్థానిక పోలీసులు మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పేలుడు దాటికి ఫ్యాక్టరీ భవనంతోపాటు చుట్టుపక్కల ఇళ్లు కూడా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై పంజాబ్ సీఎం మరియం నవాజ్ షరీఫ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలకు ఆదేశించారు. కాగా పాకిస్థాన్‌లోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేయడంతోనే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక మీడియా పేర్కొంటోంది. గత ఏడాది కూడా ఇదే ఫైసలాబాద్‌లో బాయిలర్ పేలుడు జరిగి 12 మంది మరణించారు. వారం క్రితం కరాచీలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలోనూ పేలుడు సంభవించి నలుగురు మృతిచెందారు.

# కాంగ్రెస్ కిం కర్తవ్యం

-మొదటిపేజీ తరువాయి

వేసింది. నవంబర్ 17న కోర్టు 'కాంటెంప్ట్' నోటీసు జారీ చేసి, "రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలి" అని హెచ్చరించింది. దీంతో స్పీకర్ వేగాన్ని పెంచుకుని, విచారణ పూర్తి చేస్తున్నారు. డిసెంబర్ 20లోపు నిర్ణయం ప్రకటించనున్నారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని వాంగ్మూలం ఇచ్చారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు క్రాస్-ఎగ్జామినేషన్‌లో "మేము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం" అని చెప్పారు. వారు అఫిడవిట్‌లు సమర్పించి, "పార్టీ మార లేదు, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాం అంతే" అని వాదించారు. బీఆర్ఎస్ వద్ద విప్ ధిక్కరణకు సంబంధించిన గట్టి ఆధారాలు లేకపోవడం వల్ల, ఈ ఎనిమిది మందిపై అనర్హతా వేటు వేయకపోవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. "అంటీ-డిఫెక్షన్ లా ప్రకారం, పార్టీ మారినట్లు ప్రూఫ్ లేకుండా అనర్హతా వేయలేరు" అని నిపుణులు చెబుతున్నారు. స్పీకర్ బీఆర్ఎస్ పిటిషన్లను తిరస్కరించవచ్చు. వారు కోర్టుకు వెళ్తారా లేదా అన్నది తర్వాత విషయం. కానీస్పీకర్ అయితే నిర్మయం తీసుకుంటారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ విషయంలో బీఆర్ఎస్ వద్ద గట్టి ఆధారాలు ఉన్నాయి. శ్రీహరి కుమార్తె కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా గెలిచారు. ఆయన తాను బీఆర్ఎస్ లో ఉన్నానని చెప్పుకునేందుకు అంగీకరించడం లేదు. నాగేందర్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికెంద్రాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ విషయాన్ని కాదనలేరు. ఇద్దరూ నోటీసులకు స్పందించకుండా అదనపు సమయం అడిగారు.



ఇప్పుడు అఫిడవిట్లు సమర్పించాల్సి ఉంటుంది. ఈ ఇద్దరిపై నిర్ణయం తీసుకోవాలంటే అనర్హతా వేటు వేయాల్సిందే. అనర్హతా వేటు వేయాల్సిన పరిస్థితి వస్తే ఆ ఇద్దరితో రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని రాజకీయవర్గాలుచెబుతున్నాయి. అనర్హాత వేటు కంటే.. రాజీనామా ద్వారా ఉపఎన్నికలకు వెళ్లడం కీలకం. అయితే పార్టీ మార్పు ద్వారా వచ్చిన ఉపఎన్నికల విషయంలో ప్రజలు వ్యతిరేకంగా స్పందించడానికి అవకాశాలు ఉంటాయి. అందుకే సీఎం రేవంత్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపఎన్నికలు రావు అంటున్నారు. ఇలాంటి విషయాల్లో స్పీకర్ నిర్ణయమే ఫైనల్ అవుతుంది. అందుకే ఈ వివాదం.. సుప్రీంకోర్టులో కొనసాగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# జోరుగా సాగుతున్న నీళ్ల వ్యాపారం

**హైదరాబాద్ :** శుద్ధ జలం పేరిట కొందరు వ్యాపారులు మంచి నీళ్ల వ్యాపారంతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్ల నీళ్లను సరఫరా చేస్తున్నా.. నీళ్ల వ్యాపారం జోరుగానే సాగుతోంది. వాటర్ ప్లాంట్ కేంద్రాల నిర్వాహ కులు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తూ.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా డుతున్నారు. కాలంతో సంబంధం లేకుండానే నీళ్ల వ్యాపారం తో యేటా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. సుమారుగా 50శాతం మంది ప్రజలు మినరల్ వాటర్ డబ్బా నీళ్లనే వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది.వేసవిలో ఈ వ్యాపారం మరింత ఊపందుకుంటుంది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన మినరల్ వాటర్.. ప్రస్తుతం పల్లెలకు కూడా సరఫరా అవుతుంది. ప్రతీ గ్రామంలో ఒకటి, రెండు వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. గతంలో ప్రభుత్వం ఏర్పా టు చేసిన ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలు మినరల్ వాటర్ వైపే మొగ్గు చూపుతున్నారు.మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీళ్లు శుద్ధ జలమని అధికారులు ఎంత చెబుతున్నా.. ప్రజలు ప ట్టించుకున్నట్లే కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో అక్రమంగా మంచినీళ్ల వ్యాపారం జరుగు తున్నా.. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదు. అంతటా నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్లను నడుపుతున్నా.. సంబంధిత శాఖల అధికారులు ప ట్టించుకున్న దాఖలాలే కనిపించడమే లేదు. ఏదైనా ఫిర్యాదులు వస్తే హడావుడి చేయడం, ఆ తర్వాత సైలెంట్ అయిపోవడం అధికారులకు అలవాటుగా మా రిందంటున్నారు. ఇంత జరుగుతున్నా.. జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కొంత మంది వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నేరుగా నీటిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వాటర్ ప్లాంట్ కేంద్రాలలో నీటిని శు భ్రపర్చకుండానే సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. చాలా చోట్ల శుద్ధి చేయని నీటి క్యాన్లలోనే నీళ్లను నింపుతూ ఇంటింటికీ సరఫరా చేస్తున్నారు. ఆ నీటినే మినరల్ వాటర్గా భావిస్తున్న ప్రజలు అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ప్రతీ నిత్యం ప్లాస్టిక్ డబ్బాలను శుభ్రపర్చాల్సి ఉండగా.ఏ వాటర్



ప్లాంట్ కేంద్రంలో నూ ఇలాంటి పరిస్థితి కనిపించడం లేదు. 20లీటర్ల ప్లాస్టిక్ క్యాన్ను ఆరు నెలల వరకు వినియోగిస్తే దానిని తిరిగి వాడకూడదనే నిబంధన ఉన్నప్పటికీ.. అంతటా రెండు, మూడేళ్లుగా ఒకే వాటర్ క్యాన్ను ఉపయోగిస్తూ నీటిని సరఫరా చేయ డం పరిపాటిగా మారింది. నాసిరకమైన ప్లాస్టిక్ డబ్బాలు, నొక్కులు పడి లోపలి భాగంలో నాచు, పాకురు పేరుకుపోతున్నా.. పట్టించుకోవడమే లేదని వినియోగదారులు చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలు పూర్తిగా నల్లబడిపోయి అధ్వానంగా కనిపిస్తున్నా.. మార్చే ప్రయత్నం కూడా చేయడం లేదు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే అవ కాశముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.వాటర్ ప్లాంట్ నిర్వాహకులు తన ఇంటి వద్ద, కానీ పొలంలో కానీ ఒక నీటీ బావిని (అనగా బోర్ )వేయించుకో ఇష్టారాజ్యంగా నీటిని సరఫరా చేస్తున్నా.. అడిగే వారే కరువవుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అసలు నిబంధనల ప్రకారం బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాం డర్డ్) నిర్ధేశించిన ప్రమాణాల ప్రకారమే నీటిని శుద్ధి చేయాలి. అలాగే విశాలమైన గదులతో పాటు ఏయిర్ కండిషన్ ఉన్న గదులు, ప్రయోగశాల తప్పనిసరిగా ఉండాలి. రసాయన శాస్త్రంలో గాని, మైక్రో బయాలజీ లో కనీసం డిగ్రీ పట్టా పొందిన వారు నీటి శుభ్రతను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎంత మోతాదులో కాల్షియం, మెగ్నిషియం ఉందో? గమనిస్తూ ఉండాలి.కానీ, ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. కేవలం పదో తరగతి ఉత్తీర్ణత కాకపోయినా కొందరు యువకులను నియ మించుకొని యథేచ్ఛగా నీటివ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. అర్హత, అను భవం ఉన్న వారు ఎక్కడా కనిపించడం లేదు. అంతేకాకుండా నీటిని నింపడా నికి ముందు ప్లాస్టిక్ క్యాన్లను శుభ్రంగా కడిగి రివర్స్ ఆస్మోసిస్ వ్యవస్థ ద్వారా నీటిలో బ్యాక్టీరియాను నిర్మూలించాల్సి ఉంటుంది. ఆ తర్వాత బయోలాజికల్ బ్యాక్టీరియా పరీక్షలు జరపాలని నిపుణులు పేర్కొంటు న్నారు. అయినా ఎక్కడా ఇలాంటి నిబంధనలు పాటించిన దాఖలాలే కపిపించడం లేదు.

# పత్తి రైతులకు నిరాశేనా

**అదిలాబాద్ :** ఒకప్పుడు తెల్లబంగారంగా విరాజి ల్లిన పత్తి నేడు రైతుల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నది. అతివృష్టి, అనావృష్టులతో దిగుబ డులు తగ్గటం, ప్రభుత్వం ప్రకటిస్తు న్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరం గా లేకపోవటం, బహిరంగ మార్కెట్లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితు ల మధ్య నేడు మార్కెట్లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగంలో తీవ్ర ఆందోళన కు గురి చేస్తున్నాయి.సీజన్ ఆరంభం నుంచి అన్నదాతకు కాలం పరీక్ష పెడు తూనే ఉంది. జూన్, జులై నెల లో వర్షాలు రైతులతో దాగుడు మూతలాడటంతో పాటు, మోంథా తుఫాన్ తీరని నష్టా న్ని మిగిల్చింది. మరోవైపు మార్కెట్లు, జిన్నిం గ్ మిల్లులు, సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి కొనుగోళ్ళ ను సోమవారం నుం చి బంద్ పెట్టారు. దీంతో పత్తిని అమ్ముకు నేందుకు వచ్చిన రైతులకు నిరాశ తప్ప డం లేదు. డబ్బులు అత్యవసరమైన రై తులు త క్కువ ధరకు దళారులకు పంట ను విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొం ది. పత్తి రైతుల కష్టాల పై విజయ క్రాంతి కథనం..ఖర్చులు బారెడు, లాభాలు చారెడుడజిల్లాలో తెల్ల బంగారం సాగు చేసిన రై తులకు కష్టాలు తప్పట్లేదు. పెరిగిన విత్త నాలు, ఎరువుల ధరలతో పాటు సాగుకో సం ఒక్కో ఎకరానికి రూ. 40 నుంచి రూ. 50 వేల దాకా ఖర్చు చేశారు. కనీసం ఎక రానికి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తే, లాభా ల మాట ఎలా ఉన్నా కనీసం పెట్టుబడుల మందమైనా వచ్చే అవకాశముంటుందని రైతులు భావించారు. ఈ క్రమంలో పంట చేతికొచ్చే సమయంలో తుపాన్ ప్రభావం తో ఏకధాటిగా కురిసిన వర్షాలకు అనేక ఎకరాలలో ప త్తి పంట తీవ్రంగా దెబ్బతి న్నది. ఖమ్మం జిల్లాలో లక్షా 79వేల 287 ఎకరాలు, భద్రా ద్రి కొత్తగూడెం జిల్లాలో లక్షా 99వేల 720 ఎకరాల్లో ఈ ఏడాది పత్తి పంట సాగైంది. వర్షాభావం, తెగుళ్లు, తుపాను వంటి సమస్యలతో దిగుబడు లు గణనీయంగా పడిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 8 శాతం తేమ ఉన్న ఏ గ్రేట్ పత్తి క్వింటాలుకు రూ.7521 నిర్ణ యించింది. 9 నుంచి 12 శాతం వరకు తేమ ఉంటే ఆ పత్తిలో తేమ శాతాన్ని బట్టి మద్దతు ధరను తగ్గించి కొనుగోలు చేస్తారు. జిల్లాలోని పలు జిన్నింగ్ మిల్లు ల్లో తేమ శాతం సాధారణ స్థాయిలో ఉ న్నప్పటికీ తేమ శాతం ఎక్కువ శాతం ఉందంటూ సాకు చూపిస్తూ పత్తి రైతు లను మోసం చేస్తున్నారనే ప్రచారం జరు గుతున్నది. మరోవైపు ధాన్యం



మాదిరిగా పత్తి ఆరబెట్టుకునే పరిస్థితి ఉండదు.మా ర్కెట్కు అమ్మకానికి తెస్తే అయితే సీసీ ఐకి లేదంటే ప్రైవేట్గా ఆమ్ముకొని ఇంటి కి పోవాల్సిందే. ఒకసారి ఇంటి నుంచి వాహనంలో తెచ్చిన పత్తిని మళ్లీ తీసు కోపోవాలంటే కిరాయి మీద పడి రవాణా ఖర్చు తడిసి మోపెడు అవుతుంది. దీం తో తేమ పత్తి నల్లగా మారిందనే సాకుతో ప్రైవేట్ వ్యాపారులు క్వింటాకు రూ.1000 నుంచి రూ.2 వేలు తగ్గించి కొనుగోలు చేస్తు రైతుల నడ్డివిరుస్తున్నారు.ప్రభుత్వం డిమాండ్ ఉన్నచోట సకాలం లో సీసీఐ కేంద్రాలు ప్రారంభించకపోవడం దళారులకు కలిసి వచ్చింది. గ్రామాల్లో పలువురు ఫర్టిలైజర్ యజమానులు, వడ్డీ వ్యాపారులు, పత్తివ్యాపారుల అవతారం ఎత్తారు. ఏజెంట్లను నియమించుకుని తమ కు పరిచయం ఉన్న వారితో ఆయా ప్రాంతాలలో పత్తిని కొనుగోలు చేస్తున్నా రు. తమకు రవాణా ఖర్చులు తప్పడంతో పాటు అక్కడిక్కడే డబ్బులు చెల్లిస్తారనే ఉ ద్దేశంతో రైతు లు కూడా వారికే పత్తిని విక్రయించడానికి సుముఖత చూపుతు న్నా రు.దళారులు రైతులను మద్ద తు ధరలో రూ.2వేల వరకు ముంచుతు న్నారు. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు కొట్లాది రూపాయలు నష్టపోయా రు. కాగా, పత్తిని తూకం వేసేటప్పుడు ఎలక్ట్రానిక్ కాంటాలను వినియోగిం చాల నే నిబంధన ఉన్నా, గ్రామాల్లో ఎక్కడా అవి కనిపించడం లేదు. అధికారుల నిర్ల క్ష్యం కారణంగా దళారులు పాతరకం కాం టాలను వినియోగిస్తున్నారు. పాత రకం బాట్లు వాడడంతో క్వింటాలుపై సుమారు 15 కిలోల పత్తిని అదనంగా తూకం వేస్తు న్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము మరింతగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సీసీఐ కోనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని,దళారుల దందాకు అడ్డుకట్ట వేసి తమకు న్యాయం చేయా లని రైతులు కోరుతున్నారు.

## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

-మొదటిపేజీ తరువాయి

సీఐడీ నూతన డీజీగా పరిమళన్ నూతన్ నియమితులయ్యారు. పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్, మహేశ్వరం డీసీపీగా నారాయణరెడ్డి నియమితులయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా వైభవ్ గైక్వాడ్, సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ కారే, మల్కాజ్ గిరి డీసీపీగా శ్రీధర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, వనపర్తి ఎస్పీగా సునీత, వికారాబాద్ ఎస్పీగా స్నేహమిశ్రా, కొమరం భీం జిల్లా ఎస్పీగా నిఖితా పంత్, ములుగు ఎస్పీగా సుధీర్, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, తెలంగాణ నార్కోటిక్ ఎస్పీగా పద్మజ, నాగర్ కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్ నియమితులయ్యారు.

**మిగతా ఐపీఎస్‌ల బదిలీల వివరాలు**

దేవేంద్ర సింగ్ చౌహాన్-మల్టీజోన్ డీసీపీగా బదిలీ
పద్మజా -సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోగా బదిలీ
చిన్నూరి రూపేశ్-హైదరాబాద్ డీసీపీగా బదిలీ
గిరిధర్-యాంటి-నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా బదిలీ
సంకీర్త్ -జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా బదిలీ
సుభాష్-గవర్నర్ ఏడీసీగా బదిలీ
రామ్ రెడ్డి -పెద్దపల్లి డీసీపీగా బదిలీ
అవినాష్ కుమార్-అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ( ఆపరేషన్స్)గా బదిలీ
కాజల్-ఉట్నూర్ అడిషనల్ ఎస్పీగా బదిలీ
రాజేష్ మీనా -ఎస్డీపీఏ బైంసాగా బదిలీ
మౌనిక -అడిషనల్ ఎస్పీ ఆదిలాబాద్ బదిలీ
మనన్ భట్ -ఏటురు నాగారం ఏఎస్పీగా బదిలీ
సాయ్ కిరణ్- ఏఎస్పీ నిర్మల్‌గా బదిలీ
రుత్విక్ -ఏఎస్పీ వేములవాడ
యాదవ్ వసుంధర-ఏసీపీ సత్తుపల్లిగా బదిలీ
శ్రీనివాస్-టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా బదిలీ
సునీత-వనపర్తి ఎస్పీగా బదిలీ
గుణశేఖర్-డీసీపీ రాచకొండ బదిలీ

## 25న కేబినెట్

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం, సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ పరిమితిని పాటించేందుకు, డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను ఖరారు చేయనుంది. ఈ నివేదిక పంచాయతీలు, వార్డుల వారీగా ూఅ (సుమారు 15-16%), ూు (6-10%) మరియు ఃఅ (ప్రస్తుత 27% వరకు)లకు సిఫార్సులు చేస్తూ మొత్తం 50% మించకుండా ఉండేలా తెలంగాణ ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ నివేదికసమర్పించింది. ఈసీ డిసెంబర్ 20లోపు 3 విడతల్లో 12,733 గ్రామ పంచాయతీలు 1,12,288 వార్డుల్లో పోలింగ్ నిర్వహించేందుకు సిద్ధమైంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కాలం నుంచి ఆలస్యం అవుతున్నాయి. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీలకు 42% రిజర్వేషన్‌ను ప్రధాన హామీగా చేసింది. ఈ హామీని అమలు చేయడానికి ఆగస్టులో అసెంబ్లీలో 'తెలంగాణ మున్సిపాలిటీస్ (తృతీయ సవరణ) బిల్ 2025, 'తెలంగాణ పంచాయతీ రాజ్ (తృతీయ సవరణ) బిల్ 2025'లను పాస్ చేసింది. ఇవి 50% మొత్తం కోటా పరిమితిని తొలగించి బీసీలకు 42% కోటా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు సహా అమలు చేయాలని ప్రతిపాదించాయి. అయితే, ఈ బిల్లులు గవర్నర్ పెండింగ ?లో పెట్టారు. రాష్ట్రపతికి పంపారు. అనుమతి ఆలస్యంతో, ప్రభుత్వం ఊ మి. నో. 9 జారీ చేసి 42% కోటాను అమలు చేసింది. తెలంగాణ హైకోర్టు ఈ ఊపై స్టే ఆదేశాలు జారీ చేసింది. ఇది 50% మొత్తం కోటా పరిమితిని మేల్కొల్పింది. ఫలితంగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ూఇఅ) గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆపేసింది. ఇది 14 ఓఖుఅ పోస్టులు, 27 గ్రామ పంచాయతీలు, 246 వార్డుల్లో ఎన్నికలు ఆగిపోయాయి.సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింకేబినెట్ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)పై డీఐబీ కుంభకోణం, ఇతర కేసుల్లో ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. రైతు భరోసా కేంద్రాలు, గిగ్ వర్కర్స్ బిల్‌లో సవరణలు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రారంభం వంటి అంశాలు కూడా అజెండాలో ఉన్నాయి.

## రేవంత్ ముఠా హవా..

-మొదటిపేజీ తరువాయి



కారు రేసు కేసులో తాను ఏ తప్పు చేయలేదన్నారు. తనను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడు అంటూ కామెంట్స్ చేశారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోంది. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబ సభ్యుల కన్ను పడింది. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోంది. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లతో తన వాళ్లకు రేవంత్ భూములిచ్చారు. నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోంది. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారు.

**కుంభకోణంలో బీజేపీ..**

రేవంత్ భూకుంభకోణంపై బీజేపీ నేతలు స్పందించాలి. బీజేపీ కూడా కుంభకోణంలో భాగం. అందుకే స్పందించడం లేదు. ఏవీ రెడ్డి, కృష్ణారెడ్డి, కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డిలకు భూములను అప్పజెప్పే యత్నం జరుగుతోంది. కుంభకోణంపై పూర్తి అవగాహనతో మాట్లాడుతున్నాను. రేవంత్ రెడ్డి భూకుంభకోణంపై న్యాయపోరాటం చేస్తాం. రేవంత్ ప్రభుత్వంతో పాటు.. భూములు పొందినవారు ఇబ్బందులు పడతారు. పారిశ్రామికవేత్తలు సీఎం రేవంత్ రెడ్డి ట్రాప్‌లో పడొద్దు. పెరిగిన భూముల విలువను.. రేవంత్ పేటీఎంగా మార్చుకున్నారు. మెట్రో భూములు, సెంట్రల్ యూనివర్శిటీ భూములపై రేవంత్ రెడ్డి కన్ను పడింది. ప్రజల ఆస్తిని ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులకు అప్పజెప్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక కచ్చితంగా విచారణ జరుపుతాం. ప్రతీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్‌కు చట్టం తెచ్చాం. భూములకు వంద శాతం ఫీజు కట్టేలా నిబంధన చేర్చాం. వేరే వాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసింది. 30 శాతం కడితే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారు అని ఆరోపణలు చేశారు.

**నేను ఏ తప్పు చేయలేదు..**

అలాగే, ఫార్ములా ఈ కార్ రేస్ అంశంలో గవర్నర్ ప్రాసిక్యూషన్‌కి అనుమతిపై కేటీఆర్ స్పందిస్తూ..'చట్టం తన పని తాను చేసుకుంటుంది. నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడు. ఫార్ములా కారు రేసింగ్‌లో నేను ఏ తప్పు చేయలేదు. లై డిటెక్టివ్ టెస్టుకు నేను రెడీ. కారు రేసులో ఏమీ లేదని రేవంత్‌కు కూడా తెలుసు. కడియం శ్రీహరిని కాపాడి దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. ముందుగా %+ఎవీజ% ఎన్నికలు వస్తాయి. తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి. దానం కాంగ్రెస్ గుర్తుపై సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి దొరికిపోయాడు. అనర్హత వేటు పడితే.. ఇజ్జత్ పోతుందని.. రాజీనామా చేపిస్తున్నారు. సాంకేతిక సాకులు చూపి.. కడియంను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నిక కంటే ముందే గ్రేటర్ ఎన్నికలొస్తాయి. కాంగ్రెస్, బీజేపీలు కలిసి తెలంగాణలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయి. తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తుంది. మళ్ళీ ప్రభుత్వంలోకి వస్తాం.. అన్ని లెక్కలు తెలుస్తాం' అని హెచ్చరించారు.

# రామాయంపేట మోడల్ స్కూల్‌కు కొత్త ఊపిరి విద్యార్థులకు శుభజలాలు





**మోడల్ స్కూల్‌కు మినరల్ వాటర్ వరం**
**సేవల సంక్షోభానికి శాశ్వత పరిష్కారం..**
**సమస్య చెప్పండి..వెంటనే తీర్చుతా..**
**మోడల్ స్కూల్‌లో సేవా సంకల్పం..**
**మోడల్ స్కూల్‌లో సేవా జలధార మోడల్ స్కూల్‌కు త్రాగునీటి పంపిణీ**
**చిన్నారి నిజాయితీకి శాలువా..సేవా సంకల్పంతో వాటర్ ప్లాంట్ అందించిన కంటారెడ్డి.**

**రామాయంపేట,నవంబర్21(సూర్యరేఖ)** రామయం మోడల్ స్కూల్‌లో త్రాగునీటి ఎద్దడి సమస్యను గుర్తించిన బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి ముందుకొచ్చి వాటర్ ప్లాంట్‌ను స్వయంగా ఏర్పాటు చేసి స్కూల్‌కు బహూకరించారు.శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కోసం ఎప్పుడైనా నాతో చెప్పండి. విద్య నీరు ఆరోగ్యం,ఏ సమస్య అయినా వెంటనే పరిష్కరిస్తా అని స్పష్టం చేశారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ముందుకు సాగాలని, మెరిట్ సాధించి జీవితంలో శిఖరాగ్రాలు అధిరోహించాలని ఆయన ప్రోత్సహించారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను స్వయంగా దత్తత తీసుకొని ఉన్నత చదువులు పూర్తయ్యే వరకూ సాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,సొసైటీ చైర్మన్ అంబే కొండల్ రెడ్డి, నాయకులు శ్యామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.చిన్నారి నిజాయితీకి కంటారెడ్డి శాలువాతో సత్కారం,ఈ సందర్భంగా ఒక హృదయస్పర్శక ఘటన చోటుచేసుకుంది. స్కూల్‌కు తన పిల్లాడిని దిగజేయడానికి వచ్చిన ఓ పేరెంట్‌కు బ్రాస్లెట్ పోగొట్టుకుంది.ఆరవ తరగతి విద్యార్థి హర్షిత్‌కి అది దొరకగానే వెంటనే ప్రిన్సిపాల్‌కు అందజేశాడు. చిన్నారిలోని నిజాయితీ పట్ల మెచ్చుకున్న కంటారెడ్డి, తిరుపతిరెడ్డి హర్షిత్‌ను ప్రత్యేకంగా సత్కరించి శాలువాకప్పి అభినందించారు..

# పరిపాలనను ప్రజల చెంతకు తెచ్చిన ఘనత కెసిఆర్

**వనపర్తి :** రెవెల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఈరోజు నాగపూర్ గ్రామములో జరిగింది.ఇట్టి సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు 420హామీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికత లేదని గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కె.సి.ఆర్ తెలంగాణ సాధించిన తర్వాత ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధి సాధించారని రైతాంగానికి సాగునీళ్లు,ఉచిత కరెంట్,పెట్టుబడి సాయం చేస్తూ కోటి ఎకరాలకు సాగు నీరు అందించారని కొనియాడారు ఉత్పత్తులు పెరిగి జీవనోపాధి కలిగి రైతులు రాజులా బ్రతికారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా అందకు సాగునీళ్ళు,కరెంట్ అందక 700మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశములో రైతు బంధు,రైతు రుణ మాఫీ,రైతు బీమా అందించిన గొప్ప నాయకుడు కే.సి. ఆర్ అని 1000 గురుకులాలు స్థాపించి ఎస్.సి,ఎస్.టి,బి. సి,మైనార్టీలకు ఉన్నత విద్యావంతులను చేశారని ప్రజలకు పాలన అందుబాటులోకి రావాలి అని జిల్లా కలెక్టరేట్ లు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. పాలమూరు రంగారెడ్డినీ పాడవు పెట్టింది కాంగ్రెస్. 32వేల కోట్లు ఖర్చు పెట్టీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కె.సి.ఆర్ గారు 90శాతం పూర్తి చేశారని కేవలం 1000కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్ట్ పూర్తి అయి 12లక్షల ఎకరాలకు నీళ్లు అందించవచ్చుని కానీ కాంగ్రెస్ పార్టీకి పాలమూరు పచ్చబడడం ఇష్టం లేక పడావు పెట్టారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. పరిపాలన సౌలభ్యం కోసం మండలాల ఏర్పాటు. ఉమ్మడి గోపాల్ పేట మండలములో పరిపాలన ప్రజల చెంతకు రావాలని రెవెల్లి,ఎద్దుల మండలాలు ఏర్పాటు చేశానని,ఆంజనేయుని గుడిలోని గ్రామము లేనట్లుగానే మన అభివృద్ధి పథకం తెలీని గ్రామము కూడా లేదని పునరుద్ఘాటించారు. పంచాయతీ ఎనికలకోసం మహిళలకు చీరలు అని కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉండి స్థానిక సంస్థలలో గెలిపించాలని అన్నారు. నాయకులు కష్టపడి పని చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అందుకే ప్రజల సమస్యలు తెలుసుకొని అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు కష్టపడి పనిచేస్తే బి.ఆర్.ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశములో నాగం.తిరుపతి రెడ్డి,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మాజీ జెడ్.పి.టి.సి.భీమన్న,మాజీ ఎం.పి.పి సేనాపతి,మాజీ వైస్ ఎం.పి.పి మధుసూదన్ రెడ్డి,శివరామి రెడ్డి,ఖాజా,శ్రీనివాస్ రెడ్డి,పాపులు,జగదీష్,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పాఠశాలలో ఏసమస్యలున్నా తీరుస్తా

## టిఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**రామాయంపేట, నవంబర్ 21,** రామాయంపేట మోడల్ స్కూల్లో సమస్యలు తీర్చేందుకు కంకణం కడతానని బి.ఆర్.ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హామీ ఇచ్చారు. విద్యార్థులకు త్రాగునీటి ఎద్దడి ఉన్నదన్న సమాచారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశానన్నారు. ఇకముందు కూడా స్కూల్లో ఎలాంటి సమస్యలు ఉన్న ఉపాధ్యాయ సిబ్బంది తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే తీరుస్తానని మాట ఇచ్చారు. రామాయంపేట మున్సిపల్ రెండవ వార్డ్ పరిధి కోమటిపల్లి శివారులోని మోడల్ స్కూల్లో శుక్రవారం వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి.. ఏర్పాటైన సభలో మాట్లాడుతూ విద్యార్థులు సంకల్పబలంతో తమ లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడి విద్యార్థులు మెరిట్ సాధించాలని ఆయన సూచించారు. అలాగే ఉన్నత చదువుల్లో ఆర్థికంగా వెనుకబడిన మెరిట్ విద్యార్థులను దత్తత చేసుకొని చదివిస్తానని స్పష్టం చేశారు. ఆయన వెంట మునిసిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, నిజాంపేట సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, నాయకులు శ్యామ్ రెడ్డి, నర్సారెడ్డి, చింతల రాములు తదితరులు ఉన్నారు.

లిమోడల్ స్కూల్లో బ్రాస్లెట్ పిల్లాడిని దింపేందుకు వచ్చిన ఓ పేరెంట్ బ్రాస్లెట్ పోగొట్టుకోగా.. ఆరవ తరగతి చదివే విద్యార్థి హర్షిత్ కు దొరికింది. దీంతో చిన్నతనంలోని



నిజాయితీగా ప్రిన్సిపాల్ కు అందజేసిన హర్షిత్ ను కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి శాలువాతో సత్కరించారు.

## అంగన్‌వాడీ నూతన భవననిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం..



**రామాయంపేట,నవంబర్21(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలోని అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అంగన్వాడి కేంద్రం నిర్మాణం పూర్తయితే చిన్నారులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం విద్య మార్గదర్శకత కలుగుతుందన్నారు.ఈ అంగన్వాడి నూతన భవన నిర్మాణం త్వరలో పూర్తి అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గాజుల రమేష్,కుమార్ సాగర్,శివప్రసాద్,గ్రామ కార్యదర్శి సరిత,వినయ్ సాగర్,దారం సంతోష్,అల్లాడి వెంకటేష్,బన్నీ రాథోడ్,జల అశోక్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్య కార్మికుల దినోత్సవం..



**దామరగిద్ద,నవంబర్21 (సూర్యరేఖ)** దామరగిద్ద మండల కేంద్రంలో అంబాభవాని దేవాలయం దగ్గర ముదిరాజ్ మత్స్య కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశమై ముదిరాజ్ సంఘం ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు.ఈ సమావేశానికి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావాలి మొగల్ అప్ప,ఉపాధ్యాయులు మైపాల్, బి నర్సింలు,వెంకట్,రాములు,పుట్టి రాజు,దామరగిద్ద అధ్యక్షులు మైపాల్, పొట్టి వెంకటేష్,ఊదరి వెంకటప్ప భీమప్ప నరసింహులు అంజప్ప, గంగాధర్,లక్ష్మప్ప,సంఘం ఉపాధ్యక్షులు సత్య నరసప్ప తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**శంకర్ పల్లి: నవంబర్ 21:( స్వచ్ఛ తెలంగాణ)** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులోని ఆరెగూడెం మీనా శ్రీశైలం దంపతుల ఇందిరమ్మ నూతన ఇల్లు ప్రారంభించి దంపతులతో గృహప్రవేశం చేయించారు. అలాగే నవపేట్ మండలం అక్నాపూర్ గ్రామవాసి ఊరడి భాగ్యమ్మ బందయ్య దంపతులు నిర్మించుకునే ఇందిరమ్మ నూతన ఇంటిని ప్రారంభించి వారితో కూడా గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ కొరకు పాటుపడుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పేద వర్గాల ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, శంకర్ పల్లి మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు సాతా ప్రవీణ్ కుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఎం. చంద్రమౌళి, నాయకులు చేకూర్త గోపాల్ రెడ్డి, జూలకంటి పాండురంగారెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మల్లికార్జున్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పామెన భీమ్ భరత్...

**శబరిమల దర్శనానికి వెళ్లి మృతి చెందడం ఎంతో బాధాకరమైన విషయం..**



**శంకర్ పల్లి నవంబర్ 21:( స్వచ్ఛ తెలంగాణ)** ఈనెల 20వ తేదీన శబరిమలై దేవాలయం మెట్లు ఎక్కే సమయంలో రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపురంకు గుంతల మల్లికార్జున్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. కాగా శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామే న భీమ్ భరత్ బుల్కాపురంలోని స్వర్గీయ మల్లికార్జున్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కండువా ను పార్థివ దేహం పై ఉంచారు. స్వర్గీయ మల్లికార్జున్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉదయ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు చిన్న కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల మీద బీఆర్ఎస్ పార్టీ ర్యాలీ ధర్నా





**ఖమ్మం జిల్లా,నవంబర్21(సూర్యరేఖ)** ఖమ్మం జిల్లా అధ్యక్షులు,ఎంఎల్సీ తాత మధు ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి,వెంకటవీరయ్య, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు,ఇతర రైతులతో ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలసి పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు డాక్టర్ బానోత్ చంద్రావతి,ఈ సందర్భంగా చందావతి మాట్లాడుతూ... పత్తి రైతుకు మద్దతు ధర,పత్తి కొనుగోలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చందాయని ఆరోపించారు.రైతు నిలబడితే దేశం నిలబడుతుంది రైతు కూలిపోతే దేశం ముందుకు పోదు..కనీస మద్దతు ధరకు పత్తిని ప్రతి రైతు దగ్గర నుంచి కొనుగోలు చేసేంతవరకు అదేవిధంగా సిసిఐ నిబంధనలు రైతులకు అనుకూలంగా సవరించే వరకు పారదర్శకంగా గ్రేడింగ్ అమలు చేసేంతవరకు మన ఈ పోరాటం ఆగదు అని ఆమె తెలిపారు. తేమశాతం సమస్య కాదు,సమస్య అంతా వ్యవస్థలో ఉన్న లోపాలతో వస్తోంది.వీటి పైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రైతు శ్రమకు గౌరవం రావాలి,రైతు పండించిన పత్తికి సరైన ధర రావాలి రైతు మార్కెట్లోకి అడుగుపెట్టినప్పుడు గౌరవంతో నిలబడాలని,ఖమ్మం జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రైతుల గౌరవం కోసం ధర కోసం భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుంది అని ఆమె అన్నారు.

# ఉప్పల్ ముదిరాజ్ సంఘానికి 62 లక్షల నిధులు మంజూరు






ఉప్పల్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితాపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,నవంబర్21(సూర్యరేఖ)** ఉప్పల్ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ముదిరాజ్ సంఘం బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.62 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు.ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. 62 లక్షలలో రెండో అంతస్తు పూర్తి చేయడంతో పాటు లిఫ్ట్ ఏర్పాటు, ముదిరాజ్ సంఘం అవసరమైన ఎలివేషన్ వంటి పనులకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ముదిరాజ్ కుల సంఘానికి అవసరమైన రెండవ అంతస్తుకు సంబంధించి ఏ విధంగా అయితే నిర్మాణం కావాలో ఆ విధంగా చేసుకోవడానికి సంపూర్ణ మద్దతు ఉంటదని తెలియజేయడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే ఉప్పల్ ముదిరాజ్ సంఘానికి సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాంకాళి నరసింహ ముదిరాజు ఉపాధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్,ఈగ సంతోష ముదిరాజ్,మాజీ అధ్యక్షులు కంచ మీది శివయ్య ముదిరాజ్,ఫిషర్ అసోసియేషన్ అధ్యక్షులు రాపాక వెంకటేష్ ముదిరాజు,తలారి జాంగిర్ ముదిరాజ్,ఈగ లక్ష్మణ్ ముదిరాజ్ బరంపేట రామముదిరాజ్,ఈగ శ్రీనివాస్ ముదిరాజు ఈగ బాబు ముదిరాజు, మహంకాళి కృష్ణ ముదిరాజ్,ఈగ రాజేష్ ముదిరాజ్, కుశంగుల సతీష్ ముదిరాజ్,మామిండ్ల సురేష్ ముదిరాజు ఈగ దాసు ముదిరాజ్,మంద శేఖర్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలకు కాల్చితే అన్నదాతలకు తీరని నష్టం







కాల్చొద్దంటే వినని రైతులు..

**నిజాంపేట,నవంబర్21(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా వరి కోతలు పూర్తవుతున్నాయి. ఈ నేపథ్యంలో రబ్బీ పంటల సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు.ఈ క్రమంలో చాలామంది రైతులు వరి కొయ్యలను కాలుస్తున్నారు.వరి కొయ్యలను కాల్చకుండా పొలంలో కలియ దున్నితే అధిక దిగుబడులు పొందవచ్చు అని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.అయిన వ్యవసాయ అధికారుల మాటలు పట్టించుకోకుండానే కొందరు రైతులు నిర్లక్ష్యంగా అవేమి పట్టించుకోకుండా వ్యర్థాలు నిప్పు పెట్టడంతో దట్టమైన పొగ మంచు అలముకుని కాలుష్యం పెరిగి భూసారం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పంట పొలాలలోని వరి కోయలను కాల్చవద్దని అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం కనిపించడం లేదు.వరి కోతల అనంతరం మిగిలిన గడ్డిని పశువుల మీదగా వాడడం లేదా కంపోస్టుగా మార్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**-కలియ దున్నితేనే భూస్వారం పెరుగుతుంది..**

**-మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**

వరి కొయ్యలకు నిప్పు పెట్టకుండా కలియ దున్నితేనే భూమికి మంచి భూస్వారం పెరుగుతుంది.వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలు ఏర్పడతాయి.నేలలో నీటినిల్వ సామర్థ్యం తగ్గిపోతుంది.పొటాషియం నత్రజని బాస్వరం తదితర పోషకాలు భూమిలో నశిస్తాయి. బ్యాక్టీరియా సూక్ష్మజీవులు అంతరించి పోవడం వల్ల పంటలలో ఎదుగుదల లోపిస్తుంది.వరి కొయ్యలను కాల్చకపోవడమే మేలు అంటున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు చకచక..



**నిజాంపేట,నవంబర్21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సొసైటీ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు చకచకగా కొనసాగుతున్నాయి.ఈ కొనుగోలు కేంద్రం నుండి సుమారు 20లారీ లోడుల ధాన్యం తరలించినట్లు సీఈఓ శోభరాణి తెలిపారు.మరో 15రోజులపాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది.రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియం చేసుకోవాలని కోరారు.ధాన్యం కాంటాక్ట్ చేసిన రైతులకు వారం రోజులలోపే డబ్బులు వారి ఖాతాలో జామ అవుతున్నాయని తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకుల అరెస్టు..



**బెల్లంపల్లి,నవంబర్21(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న టూ టౌన్ ఎస్సై కిరణ్,కానిస్టేబుల్ సాయికిరణ్ వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా వచ్చిన రెడ్ పల్సర్ బైక్‌ను ఆపి పరిశీలించగా ఇద్దరు యువకుల వద్ద సుమారు 1030 గ్రాముల గంజాయి లభించింది. వెంటనే విషయం వన్ టౌన్ సిఐ శ్రీనివాస్‌కు తెలియజేయడంతో కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. అరెస్టైన వారు,బెల్లంపల్లి బస్తీకి చెందిన ఎస్.కె. కలీం(29),షంషీర్‌నగర్‌కు చెందిన పెట్టం రాజేష్ (22),కలీం గతంలో కూడా గంజాయి విక్రయిస్తూ పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు.మహారాష్ట్రలోని బల్లార్షా ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి బెల్లంపల్లి పరిసరాల్లో విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.గంజాయి సాగు,నిల్వ,విక్రయం,కొనుగోలు,సేవనం వంటి వాటిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దామని సిఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## స్థానికుల సంక్షేమం,భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు..

మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్








**బెల్లంపల్లి,నవంబర్ 21(సూర్యరేఖ)** బెల్లంపల్లి రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.నెన్నెల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్జీ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమెరికాలో ఉన్న గుడిమల్ల మమత సహకారంతో మొత్తం 150 రగ్గు దుప్పట్లు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ దుప్పట్లు పంపిణీ చేశారు. డీసీపీ మాట్లాడుతూ...చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గిరిజన వృద్ధులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు స్వయంగా గ్రామాలకు చేరుకుంటున్నట్లు పేర్కొన్నారు.స్థానిక ప్రజల సంక్షేమం,భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు తెలిపారు.ప్రజల అండతో పోలీసు వ్యవస్థ మరింత బలపడుతుందని డీసీపీ అభిప్రాయపడ్డారు.దుప్పట్లు డొనేట్ చేసిన అమెరికాకు చెందిన గుడిమల్ల మమతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ సిహెచ్.హనోక్, నెన్నెల్ ఎస్ఐ ప్రసాద్, నెన్నెల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వందేమాతర గీతం 150 ఏళ్ల పురస్కరంగా సామూహిక గీతాలాపన

**బెల్లంపల్లి,నవంబర్21(సూర్యరేఖ)** వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బెల్లంపల్లిలో సామూహిక వందేమాతరం గీతాలాపన నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో మెయిన్ బజార్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల హేమాజీ, సామూహిక వందేమాతరం జిల్లా సహ ఇంచార్జ్ పులగం తిరుపతి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...వందేమాతర గీతం స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణగా నిలిచిందని స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం సుభిక్ష దిశగా సాగుతోందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి



రాచర్ల సంతోష్ జిల్లా ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్,మాజీ కౌన్సిలర్ రాజులాల్ యాదవ్ మద్దర్ల శ్రీనివాస్,కోయల్కర్ గోవర్ధన్ జిదుల రాములు పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత పట్టణ కోశాధికారి సంతోష్ అగర్వాల్ షేక్ గౌస్ బాబా,ఎర్రోజు శ్రీనివాస్ కోదాటి కళావతి గర్రెపల్లీ రాకేష్,గంపల చంద్ర మొగిలి తదితరులు వ్యాపారవేత్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థక మవుతుంది





యూత్ యాంటి డ్రగ్ సోల్జర్స్ గా పని చేయాలి..

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్21 (సూర్యరేఖ)** డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోందని..యువతను డ్రగ్స్ అనే మహమ్మరి నాశనం చేస్తుందని,ప్రతి ఒక్క యువత యాంటి డ్రగ్ సోల్జర్ గా పనిచేయాలని ఎస్పి వినీత్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో విశ్వహిందూ పరిషత్,భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...డ్రగ్స్ రహిత సమాజమే మన అందరి లక్ష్యంగాపని చేయాలన్నారు.నార్కోటి డ్రగ్ అనేది ఒక టెర్రరిస్ట్ లాంటిదన్నారు.డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోందని ఈ సమస్యను నిర్మూలించేందుకు ప్రతిపౌరుడు,ప్రతి తల్లిదండ్రులు ప్రతి ఉపాధ్యాయుడు,ప్రతి యువకుడు ముందుకు రావాలన్నారు. ఎవరైనా గంజాయి,డ్రగ్స్ అక్రమ రవాణా,విక్రయం లేదా విని యోగం చేస్తూ కనిపించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా డయ ల్ 100కు వెంటనే సమాచారం పి లుపునిచ్చారు.కార్యక్రమంలో పాలమూరు యూని వర్సిటీ ప్రొఫెసర్ రాజశేఖర్ సీఐ శివశంకర్,ఎస్ఐలు వెంకటేశ్వర్లు సునీత బజరంగ్ దళ్ జిల్లా కార్య దర్శి కన్న శివకుమార్, అధ్యక్షులు వడ్ల శ్రవణ్ నగర అధ్యక్షుడు మురళి బట్టడ్ నరేష్ వెంకటరమణ వెంకటేష్ ఆకాష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# "ఆపరేషన్ చపుత్ర" 56 మంది యువకుల్ని పట్టుకుని కౌన్సిలింగ్



నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్21 (సూర్యరేఖ)** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ పరిధిలో గురువారం రాత్రి,లోకల్ పోలీసులు ప్రత్యేక దళాలు ఆపరేషన్ చపుత్ర కార్యక్రమాన్ని నిర్వహించి కాలనీలో హెూటల్,షాపుల ముందలర పబ్లిక్ ప్లేసుల వద్ద అనుమానాస్పదంగా గుమికూడి యువతీ మహిళలకు అసౌకర్యం కలిగించేలా తిరుగుతున్న వారు నారాయణపేట నుండి26, మక్తల్-18,మరికల్ -07,కోస్గి-5 మంది మొత్తం 56 మంది యువకులను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు.అనంతరం వారందరికి మహిళల పట్ల గౌరవం,ఈవ్ టీజింగ్ హరాస్మెంట్ పై చట్టపరమైన శిక్షలు,బాధ్యతాయుత ప్రవర్తన యువత భవిష్యత్తుపై ప్రభావం వంటి అంశాలపై యువతకు వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో చైతన్యం కల్పిస్తూ,ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..నేటి యువకులే రాబోయే భావితరాలకు బాటసారులని అలాంటి యువత నేడు అర్ధరాత్రి వరకు కాలనీలలో విచ్చలవిడిగ తిరుగుతూ దారిన పోయే వారిపై అనుచిత వాక్యాలు చేస్తూ తమ విలువైన బంగారు సమయాన్ని వృధా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యువత తమకున్న సమయాన్నివృధా చేసుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని కావున,తమకున్న ప్రతి ఒక్క నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని,భవిష్యత్తులో ఉన్నతంగ ఎదిగి సమాజంలో మార్పుతీసుకురావాలని కోరారు.జిల్లా పరిధిలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే అట్టి వ్యక్తు లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.అలాగే జిల్లా పరిధిలో మహిళల భద్రత మాప్రథమ బాధ్యత..ఎవరి నుంచైనా వేధింపులు జరిగితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజలు యువకులు చట్టాన్ని గౌరవించి,బాధ్యతా యుతంగా ప్రవర్తించాలని,తల్లిదండ్రులు తమపిల్లల ప్రవర్తనపై గమ నిస్తూప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ఆపరేషన్ చపుత్రలో పట్టుబడ్డ 56మంది యువతకు ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించి కౌన్సిలింగ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే కేసులు నమోదు చేస్తామని అన్నారు.

## సీసీ రోడ్డు పనులకు కార్పోరేటర్ బోహిని దర్షన్ భూమి పూజ..



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్21(సూర్యరేఖ)**జియాగూడ డివిజన్ పరిధిలోని కురుమ బస్తీ కోటయ్యగల్లీ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు శుక్రవారం ప్రారంభమైనాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ కార్పోరేటర్ బోహిని దర్షన్ పాల్గొని భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంబించారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ బోహిని దర్షన్ మాట్లాడుతూ...డివిజన్ ప్రజా సమస్యల పరిష్కరానికై ఎల్లవేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటానని కార్పోరేటర్ బోహిని దర్షన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉల్ఫ్ శ్రీనివాస్,నర్సింగ్ రావు అమర్నాథ్ రాహుల్ సంతోష్,శ్రీనివాస్ గౌడ్,మల్లేష్ మహేష్, ఈశ్వర్ జీహెచ్ ఎంసీ అధికారి హేమంత్ తదితర స్థానిక నాయకులు పాల్గోన్నారు.

## ప్రజా సమస్యల పరిస్కారమే నా కర్తవ్యం..



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్21(సూర్యరేఖ)** కార్వాన్ డివిజన్ పరిధిలో గల మహిమాన్విత మహాంకాళి దేవాలయం ప్రాంతంలో నెలకొన్న మురుగు నీటి పారుదల సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. కార్వాన్ పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షులు,భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు గంజి రఘునాథ్ చొరువతీసుకొని జలమండలి అధికారులతో మాట్లాడి మహాంకాళి దేవాలయం ప్రాంతంలో నెలకొన్న మురుగు నీటి పారుదల సమస్య పరిష్కరింపజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిస్కారమే నా కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రవి,బాలప్ప,తదితర నాయకులు పాల్గోన్నారు

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ దుకాణాలు




**నిజాంపేట,నవంబర్21(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం వైన్ షాపులను జాతీయ రహదారులకు 500మీటర్ల దూరంలో జనసంచారం లేని స్థలాలలో ఏర్పాటు చేయాలని నిబంధనలను సూచించినప్పటికీ.మండల కేంద్రంలోని రెండు వైన్ షాప్ లు నిబంధనలకు విరుద్ధంగా నిత్యం జనాలతో కిక్కిరిసిపోయే రోడ్డు పక్కన రెండు వైన్ షాపులు ఉండడం వలన వచ్చి పోయే వాహనాలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ రోడ్డుకు ఎదురుగా జిల్లా పరిషత్ హైస్కూలు ప్రాథమిక పాఠశాల అంగన్వాడి స్కూలు ఉన్నందున రోడ్డుపై వెళ్తున్న విద్యార్థులకు అనేక ఆటంకాలకు గురవుతున్నారు.బాల బాలికలు ఈ రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు.జిల్లా కలెక్టర్,ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి వైన్ షాపులను గ్రామానికి దూరాన ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నెల 23న మక్తల్ పట్టణంలో 2కె.రన్..



సిటిఓ లక్ష్మణ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్21 (సూర్యరేఖ)** ఎన్ సీసీ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ నాలుగో ఆదివారం ఈ నెల 23న ఎన్సిసిడే ఉత్సవాలు నిర్వహి స్తున్నట్లు ఎన్సిసి -సీటిఓ లక్ష్మణ్ తెలిపారు.ఆదివారం ఉదయం 7గంటలకు మక్తల్ కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల లోని ఎన్సిసి యూనిట్ ఆధ్వర్యం లో 2 కె.రన్(అంబేద్కర్ కూడలి నుండి దండుగేట్ వరకు)నిర్వహిస్తున్నట్లు లక్ష్మణ్ తెలిపారు. ఔత్సాహికులైన బాలబాలికలు,యువత 2 కె.రన్ లో పాల్గొనాలని లక్ష్మణ్ కోరారు.2 కె.రన్ అనంతరం మక్తల్ కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ లో ఎన్ సీసీ పరేడ్ ఉంటుంది.దానితో పాటు ఎన్ సిసి విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని లక్ష్మణ్ తెలిపారు.కావునా పురప్ర ముఖులు, విద్యావేత్తలు,మాజీ సైనికులు సామాజిక సేవకులు విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని 77వ ఎన్ సీసీ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని,సిటిఓ లక్ష్మణ్ కోరారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో రూ.9.20 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణాలకు నిధులు మంజూరు

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**ఉప్పల్,నవంబర్21(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రంగాలలో దూసుకుపోతుందన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం కాప్రా డివిజన్‌లో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణానికి రూ.9.20 కోట్ల నిధులను మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు.దీంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి కాప్రా తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం చేపట్టిన పాలాభిషేకం కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాట ఇచ్చారంటే..మడిమ తిప్పని మహానేత మన సీఎం రేవంత్‌రెడ్డినని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు.నాడు



కాప్రాకు రేవంత్ రెడ్డి వచ్చిన సమయంలో కాప్రా సర్కిల్‌లో స్పోర్ట్స్ స్టేడియాలను నిర్మిస్తామని మాట ఇచ్చారన్నారు.ఆ మాట ప్రకారం కాప్రా డివిజన్‌లోని వల్వార్‌నగర్‌లో రూ.3.20 కోట్లతో స్పోర్ట్స్ స్టేడియం,గెలీలియోనగర్‌లో రూ.6కోట్లతో స్పోర్ట్స్ స్టేడియంల నిర్మాణానికి నిధులను మంజూరు చేయించిన మహానేత మన సీఎం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా,చర్లపల్లి కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి,బొంతు శ్రీదేవీ మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి,సీత రామ్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రాజేందర్,కొత్త అంజిరెడ్డి రాఘవరెడ్డి,పత్తి కుమార్,కాప్రా డివిజన్ అధ్యక్షులు



కోబరి నాగశేషు,ఏ ఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్,గడ్డం యాదగిరి,పెద్ది శ్రీను,తోటకూర శ్రీకాంత్,ఎక్బుల్,పుట్టబాబురావు,మల్లారెడ్డి,రాకేష్ యాదవ్,నాగరాజు యాదవ్ సాయియాదవ్ శ్రీహరి, ముర్తజా,ప్రదీప్,సంతోష్,సతీష్ యాదవ్ రిజ్వాన్, షాబుధిన్,రిజ్వాన్ ఖాన్,ప్రశాంత్ గౌడ్ సురేందర్ రెడ్డి, జగదీష్ అశోక్,అలీ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలి..

**ఎస్సై రాజేష్..**




**నిజాంపేట,నవంబర్21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఐ రాజేష్ రోడ్డు భద్రత నియమాలపై మండల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తప్పకుండా లైసెన్స్,ఆర్ సి,ఇన్సూరెన్స్,కలిగి ఉండాలని అలాగే హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నటినట్లయితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, రైటర్ రాజు కానిస్టేబుల్ దయానంద్,మాజీ మండల కోషన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి..

**ఐఎన్టియుసి కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు**





**నస్పూర్,నవంబర్21(సూర్యరేఖ)** కార్మికులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలు పరిష్కరించాలని ఐఎన్టియుసి కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అన్నారు.శుక్రవారం ఎస్ఆర్పి త్రీగనిపై నిర్వహించిన బాయిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. దీర్ఘకాలికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని,కార్మికులకు త్రాగునీటి సమస్య లేకుండా 2000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓఆర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని అన్నారు.కోల్ కట్టర్, ట్రామర్,లైన్ మెన్,సపోర్ట్ మెన్ వంటి క్యాటగిరి పనులు చేస్తున్న వారికి,ఐఈడి విభాగం పరిశీలించినప్పటికీ,ఇప్పటివరకు ప్రమోషన్లు ఇవ్వలేదని అన్నారు.మహిళా ఉద్యోగినిల టాయిలెట్స్ హైజీనిక్ కండిషన్‌లో నిర్వహించడం లేదని,వాటికి వెంటనే డోర్లు ఏర్పాటు చేసి సరియైన మెంటేనేన్స్ నిర్వహించాలన్నారు.చలికాలం కోసం ఇవ్వాల్సిన వామ్ కోట్స్,ఇంకా అందలేదని అన్నారు. రెగ్యులర్ టెక్నీషియన్ తో పాటు హెల్పర్స్ కూడా ఉండాలని అన్నారు.అన్ని సమస్యలు యాజమాన్యంతో చర్చించామని వారు స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి త్రీ గని ఫిట్ సెక్రటరీ ఆర్ గోపాల్,గరిగ స్వామి,ఏనుగు రవీందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు

**మత్స్య కారులకు సర్కారు చేయూత..**
**తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్**

**రాజేంద్రనగర్,నవంబర్21(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చెరువులు,కుంటలకు అధునాతన టెక్నాలజీని ఉపయోగించి వచ్చే జనవరి నుంచి ఏప్రిల్ లోగా మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ జిల్లాల నుంచి వచ్చిన మత్స్యకారుల సంఘాల నాయకులు,ఉత్తమ మత్సకారులకు శుక్రవారం రాజేంద్రనగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అవార్డులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మత్స్య సహకార ఫెడరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐదు వేల మత్స్య సహకార సంఘాలు,ఐదు లక్షల మంది సభ్యులు వారి కుటుంబాలను లక్షా మత్స్యకారుల చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందున్న పని అని గుర్తు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26వేల చెరువులు,101 రిజర్వాయర్లతో పాటు కుంటలను గుర్తించి వాటికి 2026 జనవరి నుంచి ఏప్రిల్ వరకు మ్యాపింగ్ చేయనున్నట్లు




ప్రకటించారు.అందుకోసం ప్రణాళికలు జరుగుతున్నాయన్నారు.చెరువులను, కుంటలను మత్యఉత్పత్తి కేంద్రాలుగా అభివృద్ది చేస్తున్నామన్నారు.జిల్లాలో ఉన్న ప్రతిభావంతులైన మత్స్యకారులను గుర్తించి వారిని అవార్డులతో సన్మానిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.కార్యక్రమంలో మత్స్యశాఖ డైరెక్టర్ నిఖిల శ్రీనివాస్ లక్ష్మీనారాయణతో పాటు పలువురు మత్ససహకార సొసైటీల సభ్యులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గానికి మెదక్ జిల్లా జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామిరాక

**కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్**

**కొల్చారం,నవంబర్ 21(సూర్యరేఖ)**నర్సాపూర్ పట్టణంలో శ్రీసాయి కృష్ణ గార్డెన్ లో మధ్యాహ్నం 2:00 గంటలకు మెదక్ జిల్లా ఇన్చారి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా కొల్చారం మండలానికి మంజూరైన 62 కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది. అలాగే మహిళా సంఘాలకు



ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్,లు తెలిపారు. ఈ సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశంగౌడ్ మాట్లాడుతూ... కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు యువజన కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరూ కూడా తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామం నుండి గ్రామాలకు మంజూరైన కళ్యాణ్ లక్ష్మి,షాది ముబారక్ మంజూరైన లబ్ధిదారులను తీసుకురావాలని సూచించారు.కార్యక్రమం చాలా ఎంతో ప్రతిష్టాత్మమైనది కాబట్టి,ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మల్లేశం గౌడ్ తెలిపారు.

# అయ్యప్ప మాలాధారణతో సకల సౌభాగ్యాలు కలుగును

**నిజాంపేట,నవంబర్21(సూర్యరేఖ)** అయ్యప్ప మాలదర్శి సకల భాగ్యాలు కలుగుతాయని నిజాంపేట మండల అయ్యప్ప సేవా సమితి గురుస్వామి బజార్ రంజిత్ గౌడ్ అన్నారు. మండలానికి చెందిన పలువురు భక్తులు అయ్యప్ప మాల ధరించి సన్నిధానాలు ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రతిరోజు నిత్యపూజ ధూప దీప నైవేద్యాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 41రోజులు దీక్షతో స్వామివారికి నిత్య పూజలు అందిస్తే అష్ట ఐశ్వర్యాలు కలుగుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. మండలంలో సుమారు 40మంది స్వాములు అయ్యప్ప మాల ధరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇదే సంకల్పంతో ఆ హరిహర పుత్ర అయ్యప్ప కృపతో నిజాంపేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి కంకణ బద్దులం మవుతున్నమని తెలిపారు.



అయ్యప్ప గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ పూర్తి సహాయ సహకారాలు అందించి గుడి నిర్మాణానికి భాగ్య స్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు యాదగౌడ్,పెద్ద పైడి నవీన్ రెడ్డి,నాయిని వెంకటేశం,వీరముల్లు బాలకృష్ణ, రామచంద్రం,ప్రదీప్ రెడ్డి,రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్,నవీన్ గౌడ్,ప్రవీణ్,ప్రణయ్ రెడ్డి,పంజా శ్రీనివాస్,నరేష్ గౌడ్,ప్రణయ్ గౌడ్, బాల్ రెడ్డి,మధు గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,మనోహర్ కన్నెస్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసమే బీజేపీ ప్రభుత్వం..కాంగ్రెస్ పాలనలో నిండా మునిగిన రైతులు

**నాంపల్లి,హైద్రాబాద్, నవంబర్21(సూర్యరేఖ)** దేశంలో రైతు సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ పాలన నుంచి రైతును దేశ నిర్మాణ భాగస్వామిగా నిలబెట్టిన పాలన వరకు ఇది మన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకొచ్చిన మార్పు అని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా కార్వాన్ లో ఏర్పాటు చేసిన



సమావేశంలో దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...రైతు సంక్షేమం మన మోదీ ధ్యేయం అని,కంగ్రెస్ పార్టీ,బీజేపీ పార్టీకి గల వ్యత్యసం వివరిస్తూ..కాంగ్రెస్ హయాంలో 2004 నుంచి14 వరకు వ్యవసాయ బడ్జెట్ సగటున రూ.27,000 కోట్లు మాత్రమే నాని,బీజేపీ పాలనలో 2004 నుంచి 25 వరకు వ్యవసాయ బడ్జెట్ రూ.125,000 కోట్లు అన్నారు.కాంగ్రెస్ హయాంలో పెట్టుబడి సాయం అసలు ఇవ్వలేదని,బీజేపీ పాలనలో రూ.3.70 లక్షల కోట్లు పెట్టుబడి సాయం నేరుగా రైతుల ఖాతాల్లోని చేరాయని అన్నారు.కాంగ్రెస్ హయాంలో ధాన్యం కొనుగోళ్ళు కేవలం రూ.4.40 లక్షల కోట్ల చెల్లింపులు మాత్రమేనాని,బీజేపీ హయాంలో ధాన్యం కొనుగోళ్ళు రూ.12.51లక్షల కోట్ల చెల్లింపులు జరిగినయన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు రుణాలు రూ.7 లక్షల కోట్లు మాత్రమేనాని బీజేపీ హయాంలో ఈ ఏడాది లక్ష్యం 25 లక్షల కోట్లు, కాంగ్రెస్ హయాంలో పంటల బీమా అసలు లేదని,బీజేపీ హయాంలో ఈ ఏడాది రైతులకు అందజేసిన క్లెయిమ్స్ రూ.1.83 లక్షల కోట్లు అన్నారు.కాంగ్రెస్ హయాంలో భూసారం పట్ల శ్రద్ధ అసలు లేదని,బీజేపీ పాలనలో - భూసారంకై 25 కోట్ల సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ జరిగిందని దేవర శ్రీనివాస్ అన్నారు.

## మక్తల్ నూతన ఎంఈఓను సన్మానించిన రుద్రసముద్రం మాజీ సర్పంచ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్21(సూర్యరేఖ)** మక్తల్ మండల కేంద్రంలో శుక్రవారం నూతన ఎంఈఓ అమీరుద్దీన్ ను సన్మానించారు. రుద్ర సముద్రం గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ-శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు స్కూల్ అబ్దేషన్ విషయంలో టీచర్ల కొరత 9,10, లలో ఉంది కాబట్టి డిప్టేషన్ రద్దుచే సిమా గ్రామంలో టీచర్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం స్వప్నను డిప్యూటేషన్ రద్దు చేసి ఎంపియుపిఎస్ రుద్రసముద్రం పాఠశాలకు పంపించండని,విద్య వాలెంటర్లన్ గ్రామస్తులు లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు మాట్లాడడం జరిగినది,అందుకు ఎంఈఓ సానుకూలంగా స్పందించి డివో నుంచి ఆర్డర్ కాపీ తీసుకొని రావాలని తెలిపి,గ్రామం



తరపున సన్మానం చేయడం జరిగింది

# డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ పుట్టిన రోజు వేడుకలు

**మందమర్రి,నవంబర్22(సూర్యరేఖ)** మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పుట్టిన వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పీసిసి సభ్యులు నూకల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నూకల రమేష్ మాట్లాడుతూ... చెరగని చిరునవ్వు,చెదరని ఆత్మవిశ్వాసం,మాట ఇస్తే తప్పునితనం,పేదల గురించి ఆలోచించే తత్వం అన్ని కలబోసిన నాయకురాలు మంచిరాల డిసిసి అధ్యక్షురాలు సురేఖమ్మ అని అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి డిసిసి అధ్యక్షురాలుగా సురేఖమ్మ పార్టీకి విశేష కృషి చేశారని,జిల్లాలో మూడు నియోజకవర్గాలను అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించారని ఆమె సేవలను కొనియాడారు.జిల్లాలో భారత్ జోడో యాత్ర,ఆజాద్ కి గౌరవ్ యాత్ర,రాజీవ్ సద్భావన యాత్ర, వంటి కార్యక్రమాలు వందల కిలోమీటర్లు




చేపట్టిన పాదయాత్ర వంటి కార్యక్రమాల విజయవంతం చేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేశారన్నారు.అహర్నిశలు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పేద బడుగు బలహీనవర్గాల వారికి అండగా నిలిచారని అన్నారు.ప్రజలకు మేలు కలిగించే సామాజిక సేవా కార్యక్రమాలు అనేకం చేపట్టి ఆమె జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని,పేద ప్రజల పెన్నిధై, అనుక్షణం ప్రజల కోసం తపిస్తూ,నమ్ముకున్న ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సురేఖమ్మ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి ముజాహిద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్దన్,సీనియర్ జిల్లా నాయకులు నర్సోజీ, యువజన కాంగ్రెస్ నాయకులు నరేందర్,రంజిత్, నవీన్ కిరణ్ సతీష్ సురేష్ అనిరుద్ సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్21 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో చిత్తడినేలల (వెట్ ల్యాండ్స్) జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని తనఛాంబర్ లో చిత్తడి నేలల (సంరక్షణ నిర్వహణ)నియమాలు,2017ప్రకారం తడి భూములనో టిఫికేషన్-రాష్ట్ర ఉత్తర్వులలో చిత్త డినేలల సర్వే,సరిహద్దులు నోటిఫి కేషన్ కోసం జిల్లా తడి భూముల కమిటీ ఏర్పాటు చేశారు.ఆకమిటీకి చైర్మన్ గా అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి3నెల ల్లోపు జిల్లాలోని అన్నిచిత్తడి నేలల జాబితాను సిద్ధంచేయాలని 6నెల ల్లోపు తెలియజేయవలసిన చిత్తడి నేలల జాబితాను సిద్ధం చేయాలని ఆమె తెలిపారు.ఈ నిబంధనల ప్రకారం నియంత్రణ కోసం,వాటి సంక్షిప్త పత్రాల ఆధారంగా గుర్తించబడిన చిత్తడి నేలలను సిఫార్సు చేయా లన్నారు.ఒక సంవత్సరం లోపు అన్ని చిత్తడి నేలల సమగ్ర డిజిటల్ జాబితాను సిద్ధం చేయాల్సిఉంటుందన్నారుఅలాగే నోటిఫైడ్ చిత్తడి నేలలు వాటి ప్రభావ జోన్లలో





నియంత్రించాల్సిన అనుమతించాల్సిన కార్యకలాపాల సమగ్ర జాబితాను అభివృద్ధి చేయాలని చెప్పారు.నిషేధిత కార్యకలాపాల జాబితాకు ఏవైనా చేర్పులు ఉంటే సిఫార్సుచేయాలన్నారు.నోటిఫై చేయబడిన ప్రతితడి భూములకు సమగ్రనిర్వహణ ప్రణాళికను సమీక్షించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చిత్తడి నేలలు(సంరక్షణ నిర్వహణ) నియమాలు 2017 ప్రకారం నిర్దేశించిన విధంగ తడి భూముల నోటి ఫికేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి జిల్లాలో ఒక జిల్లా తడి భూముల కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ హైదరాబాద్ ప్రధాన అటవీ సంరక్షణాధికారి అభ్యర్థన మేరకు నారాయణపేట జిల్లా చిత్తడి నేలల కమిటిని ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు.కాగా ఈ కమిటీకి చైర్మన్ గా జిల్లా కలెక్టర్,కన్వీనర్ మెంబర్ గా జిల్లా అటవీశాఖ అధికారితో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్లతో కూడిన 7 మంది సంబంధిత శాఖల అధికారుల బృందం కమిటీ ఉండనుంది.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్,జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,నీటి పారుదలశాఖ అధికారి బ్రహ్మ నందరెడ్డి పాల్గొన్నా రు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి





జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,నవంబర్21(సూర్యరేఖ)**
యువత,విద్యార్థులు సహా ప్రతీ ఒక్కరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలంటే మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు.స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన అధికారులు,పోలీసు సిబ్బందితో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,లు సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. ప్రస్తుతం డ్రగ్స్,మత్తు పదార్థాల వాడకం పెరిగిపోతూ మహమ్మారిలా సమాజాన్ని, యువతను చెడు మార్గం వైపు నడిపిస్తుందన్నారు. వీటిని అలవాటు చేసుకోవడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కలుగుతాయనీ అనేక సందర్భాల్లో మానసిక శారీరక,సామాజిక పరమైన సమస్యలకు లోనుకావాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు యువత మత్తుపదార్థాలకు బానిసగా మారడంవల్ల వారి కుటుంబాలు,దేశ సమాజం ప్రభావితం అవుతుందని తెలిపారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... మత్తుపదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు చూపుతాయనీ నేర ప్రవర్తనతో భవిష్యత్తు అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వృత్తి పరంగా వ్యక్తిగతంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలంటే మంచి అలవాట్లు అలవర్చుకుని,చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్స్ నిర్మూలన అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉద్యోగులతో ముఖాముఖి..

నేడే సింగరేణిలో “డయల్ యువర్ సీఎండీ”



**మందమర్రి,నవంబర్21(సూర్యరేఖ)** సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ,వైద్య సేవల మెరుగుదల,ఉద్యోగుల సమస్యలను ప్రత్యక్షంగా తీసుకువచ్చేందుకు సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ శనివారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు “డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం” నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సింగరేణి అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు పాల్గొనవచ్చని,సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల,రక్షణ,వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చని,ఈ కార్యక్రమంలో పాల్గొన్నదలచిన వారు 040-23311338 నెంబర్ కు కాల్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## నేడు మంత్రి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి



**కొల్చారం,నవంబర్21(సూర్యరేఖ)** మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులను నర్సాపూర్ నియోజకవర్గ చెందిన సాయి ఫంక్షన్ హాల్ శనివారం మధ్యాహ్నం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని,తప్పకుండా కల్యాణ లక్ష్మిలబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం తాహసిల్దార్ శ్రీనివాస్ చారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రామంతపూర్ అవే మేరియా పాఠశాలలో టాలెంట్ ఫీస్ట్-2025-2026






**ఉప్పల్,నవంబర్21 (సూర్యరేఖ)** విద్యాకేళికి సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచే హైదరాబాద్ ఆర్చడియోచేసే ఎడ్యుకేషనల్ సొసైటీ (హైదరాబాద్ ఆర్చడియోచేసే ఎడ్యుకేషనల్ సొసైటీ) టాలెంట్ ఫీస్ట్ 2025-2026 పోటీలు రామంతా పూర్ అవే మరియా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.హెచ్ఎఈఎస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ ఫిస్ట్ పోటీలు 21,22 తేదీలలో జరుగుతాయి. మొదటి రోజు1800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు కలము,గలము నృత్యములతో తమ నైపుణ్యాలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఎ ఈఎస్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ బాలశౌరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల జీవితంలో అక్షర జ్ఞానం మాత్రమే కాదు..అంతర జ్ఞానం కూడా ముఖ్యమని అన్నారు.రేపటి సమాజానికి దారులు వేసే భవిష్యత్తు సారథులు అన్నారు.ఈ సందర్భంగా అభిమేర్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరపాటి జయప్రతాప్ మాట్లాడుతూ...ఇక్కడ వెలిగిన ప్రతిభ దీపం రాబోయే సంవత్సరాలలో మరింత ప్రకాశిస్తుందని తెలుపుతూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ ఫిస్టులో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్లూరులో జన విజ్ఞాన వేదిక





**ఖమ్మం జిల్లా,నవంబర్21(సూర్యరేఖ)** నవంబర్ 7వ తారీఖున మొదలుపెట్టి డిసెంబర్ రెండో వారం వరకు వివిధ స్థాయిల్లో చెకుముఖి సంబరాలను నిర్వహిస్తుంది.దీనిలో భాగంగానే నవంబర్ ఏడో తారీఖున పాఠశాల స్థాయిలో ఖమ్మం జిల్లాలోని సుమారు 400 ప్రభుత్వ ప్రైవేటు, రెసిడెన్షియల్,మోడల్ ఉన్నత పాఠశాలల్లో 40,000 మంది విద్యార్థులకు నిర్వహించింది.శుక్రవారం జిల్లాలోని 20 మండలాలు,ఖమ్మం సిటీలోని మూడు జోన్లు మొత్తం 24 చోట్ల మండల స్థాయి సంబరాలు నిర్వహించింది. కల్లూరు మండలంలో పీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరులో మండల స్థాయి సంబరాలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు రమణయ్య, బత్తుల శ్రీనివాస్, నాగలక్ష్మి యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.విజయ్ కుమార్ పాల్గొని శాస్త్రీయ పరిశోధనలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మండల పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు కీశే రాయల స్వరాజ్యం మెమోరియల్ పేరిట రాయల నాగేశ్వర రావు,శ్రీదేవి,లకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.

**ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో..**

ప్రధమ బహుమతిని జెడ్పిఎస్ఎస్ గర్ల్ పాఠశాల నుండి ఆర్.శివనందిని బి.నవ్య,శ్రీదుర్గ బి.తేజస్వని పొందారు.ద్వితీయ బహుమతిని జెడ్పిఎస్ఎస్ చంద్రుపట్ల పాఠశాల నుండి ఆర్.సాయి వెన్నెల,కె.శ్రీధర్ బి.తేజస్విని పొందారు.తృతీయ బహుమతి జిల్లా పరిషత్ హైస్కూల్ చిన్న కోరుకొండి పాఠశాల నుండి ఐ.త్రిష,ఎన్.అభిషేక్,కె.శాన్వి పొందారు.

**ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో..**

ప్రధమ స్థానంని బాలాజీ పాఠశాల నుండి యస్.అశ్విన్ రెడ్డి,ఎం.నాగ చైతన్య, ఎం.హర్షిత,లు పొందారు.ద్వితీయ స్థానంని తెలంగాణ గ్రామర్ పాఠశాల నుండి ఇ.సాయికృష్ణ ఎన్.సుధీక్ష, ఎం.జస్వంత్,లు పొందారు.తృతీయ స్థానంను విజ్ఞాన పాఠశాల నుండి పి.సింధు,ఎండి అబ్దుల్ నజీద్, యస్.పూజితలు పొందారు.

**రెసిడెన్షియల్ పాఠశాల విభాగంలో**

ప్రధమ స్థానం నిత్సర్ తెలంగాణ సోషల్ ఎలిఫేర్ పాఠశాల నుండి ఎం.షాలినిదేవి ఐ.పల్లవి టి.విద్యలు పొందారు. జిల్లాస్థాయి పరీక్ష నవంబర్ 28న ఖమ్మంలో జరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీలు కరీంనగర్ లో డిసెంబర్ 12నుండి14 వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక కల్లూరు మండల అధ్యక్షులు అలెగ్జాండర్,ప్రధాన కార్యదర్శి జి.సుధీర్, ఎం.సత్యం,ఎస్.శ్రీనివాస రెడ్డి,ఎస్.వి నాగమణి,వి. శ్రీనివాసరావు,కె.జ్యోతి,ఎస్కే షకీరా నాగేశ్వరరావు, శ్రీనివాస్,రమాదేవి రాంబాబు వై.రాంబాబు,కె.పుల్ల రావు,మరియు మండలంలోని ఇతర సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జైవివి మండల అధ్యక్షులు అలెగ్జాండర్ పోటీ లో పాల్గొన్న విద్యార్థుల పాఠశాల ఉపాధ్యాయ మిత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ,ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి, రాష్ట్ర స్థాయికి వెళ్లాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# నారాయణపేట్ జిల్లా పిడిఎస్ యూ మహాసభలను జయప్రదం చేయండి

పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఎస్.సాయి కుమార్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్21 (సూర్యరేఖ)** రేపు ఎల్లుండి రెండు రోజుల పాటు జిల్లా కేంద్రంలో జరిగే నారాయణపేట్ పిడిఎస్ యూ జిల్లా మూడవమ హాసభలను విద్యార్థులు విద్యావేత్త లు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శుక్రవారం ప్రెస్ క్ల బ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఎస్.సాయి కుమార్,జిల్లా విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.ఈ మహాసభలు రేపు ఉదయం 11గంటలకు విద్యార్థి ప్రదర్శన ప్రారంభం అయిన అనంతరం మెట్రో గార్డన్ పంక్షన్ హాల్ చేరుకొని బహిరంగ సభ ఉంటుందని అన్నారు.ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఇలెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ముఖ్యవక్తగా పివైఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.హన్మేష్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ నగేష్,పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుకార్య దర్శిలు కె.పృథ్వి ఎస్.అనిల్, తది తరులు పాల్గొని విద్యారంగ సమస్యలు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై,సమాజంలోని వివిధ రకాల అసమానతలపై,ప్రసంగిస్తారు.ఇరవై మూడవ తేదీన జిల్లా వ్యాప్తంగా హాజరైన ప్రతినిధులతో సభ ఉంటుందని,ఇందులో జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సమష్య పై నిర్వహించిన గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలుకు సన్నద్ధంకోసం చర్చలు జరుగుతాయని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి బి.అజయ్ కుమార్,ఉపాధ్యక్షులు గౌస్, సహాయ కార్యదర్శి వెంకటేష్,కోశాధికారి మహేష్, జిల్లా నాయకులు సురేష్ రాజు పాల్గొన్నారు.

# చిలుకానగర్ డివిజన్ లో రూ.27 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్





ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్, నవంబర్21(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శుక్రవారం జిహెచ్ఎంసి అధికారులు సాయిరాంనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి సుమారు రూ.27 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ.వెన్నెల గౌడ్,ఏ.ఈ.రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్,పల్లె వేణుగౌడ్ బాలకృష్ణగౌడ్ శ్యామ్ బంటి గౌడ్ చిన్న సాయిరాంనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జిఎస్.సాబీర్ పాషా, ప్రకాష్,రవీందర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు..

కష్టంలో ఉన్న స్నేహితుడికి చేయూత..



**ఖమ్మం జిల్లా,నవంబర్21(సూర్యరేఖ)** కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన కోనూరు వెంకట్ చిన్న కుమార్తె ఇటీవల దుర్మరణం చెంది,ఆ కుటుంబం దుఃఖ సముద్రంలో మునిగి ఉండగా మేమున్నామంటూ ఇంటర్మీడియట్ 1995,1997,బ్యాచ్ మిత్ర బృందం ఆ కుటుంబానికి రూపాయలు రూ.37000ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు."పోయినవారిని ఎలాగో తీసుకురాలేం" కనీసం మిత్రునికీ ఆర్థికంగా సహాయ పడాలని ఉద్దేశంతో దారా సురేష్ గుప్తా,వేము కృష్ణ, గంగుల నారాయణ తోటి మిత్రులతో చర్చించి ఎవరికి తోచిన అంత ఆర్థిక సాయం సేకరించి మిత్రునికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మిత్ర బృందం మాట్లాడుతూ...మా బ్యాచ్ వారికీ ఎవరి కష్టం వచ్చినా ఈ విధంగా తలా కొంత వేసుకొని ఇవ్వడం చాలా సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. మిత్రుని కష్టంలో అండగా వున్న మిత్ర బృందాన్ని చూసి ప్రజలు అభినందనలు తెలియజేశారు. ప్రార్థించే పెదవుల కన్నా చేయూతనిచ్చే చేతులు మిన్న,అంటూ ఇంటర్మీడియట్ బ్యాచ్ వారికి కల్లూరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రూ.5 లక్షల ప్రపోజల్ ఎల్ఓసి అందజేసిన మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేట జిల్లా,నవంబర్21(సూర్యరేఖ)** మక్తల్ మండలం,పారేవుల గ్రామని వాసి సుమిత్ర భర్త/బాలస్వామి గత కొంతకాలంనుండి అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్సకు వైద్యసహాయంకోసం శుక్రవారం హైదరాబాదులో పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య క్రీడాయువజన సర్వీసులశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని సంప్రదించగకి ముఖ్యమంత్రిసహాయ నిధి ద్వారా రూ.5లక్షల ప్రపోజల్ ఎల్వోసిని మంజూరు చేయడం జరిగింది.సంబంధిత ప్రపో జల్ ఎల్ ఓసని ఆదివారం మంత్రి అధికారిక నివాసంలో వారికి అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి వారితో మాట్లాడుతూ..మంచి వైద్యం అందించి,బాధితుడు త్వరగా కోలుకోవాలని,మీకు,మీ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూర్చినందుకు సంతో షిస్తున్నానని,రాష్ట్రంలోని నిరుపేద,ప్రజలకి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగని లుస్తుందని ప్రజలు ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఆనందముగా ఉండాలని కోరు కుంటున్నానని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు.

## పూర్తిగా నెరవేరని ఆరు గ్యారంటీలు, విజయోత్సవాలు దేనికి.?

వెంకటేష్ యాదవ్



**నాంపల్లి,హైద్రాబాద్, నవంబర్21 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రజాపాలనలో మహాలక్ష్మి ఫ్రీబస్సు మినహా ఇంత వరకు పూర్తిగా నెరవేరని ఆరు గ్యారంటీల జాడేది అని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ... రూ.500 సిలిండర్,200 యూనిట్ల ఫ్రీకరెంట్ అర్హత గల వారికీ అరకొరగా కూడా అందలేదన్నారు.ఆసరా పెన్షన్లు రూ.4వేలు ఎప్పుడు పెంచుతారని వృద్ధులు ఎదురు చేస్తున్నారని. నూతనగా పెళ్లి ఐన వారికీ కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎటూపాయే యని,మహిళలకు రూ.2వేల 500ఆర్థిక సహాయం జడనే లేదని,ఇగ రైతులకు మూడు దఫాలు రైతు భరోసా పైసలు రేవంత్ సర్కారు పూర్తిగా ఎగ్గొట్టినదాని బోనస్ పేరిట బోగస్ మాటలు కోతలు దాటాయని,రెండు దఫాల పెండింగ్ బోనస్ పైసలు ఇంకెప్పుడు ఇస్తారని రైతన్నలు ఎరువుల కొరతతో క్యూలైన్లోనే ప్రాణాలు పోయేస్థితికి రేవంత్ సర్కార్ తీసుకువచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేసారు.రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం పథకాలు అందజేసి డిసెంబర్ 1నుంచి 9వతేదీ వరకు ప్రజా విజయోత్సవాలు జరుపుకోవాలని వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేసారు.లేదంటే ఇస్తామన్న ఆరు గ్యారెంటీలు ఎక్కడికి పోయినాయని కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీస్తారని హెచ్చరించారు.

# బీసీ సంఘాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

**కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 42శాతం బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించిన బీసీ జేఏసీ**
**బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలి..**
**బీసీ జేఏసీ జిల్లా కో-ఆర్డినేటర్ వడ్డేపల్లి మనోహర్**



**మందమర్రి,నవంబర్21(సూర్యరేఖ)** బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ పార్టీని బీసీ ప్రజలు నమ్మరని,బిసి రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కో-ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్ డిమాండ్ చేశారు.బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా జేఏసీ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా కో-ఆర్డినేటర్ వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ...బీసీ సంఘాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని,బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ పార్టీని బీసీ ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించేందుకు డిసెంబర్ 1నుండి జరుగనున్న పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగాన్ని సవరించాలని ఇందు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలన్నారు. ప్రధాని సమయం ఇవ్వకపోతే ఇండియా కూటమి తరపున పార్లమెంటు సమావేశాలను స్తంభింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి పార్లమెంట్ లో బీసీ బిల్లుపై చర్చ చేపట్టి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపాలని,లేని పక్షంలో డిసెంబర్ మొదటి వారంలో వేలాది మందితో పార్లమెంటును దిగ్బంధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించకుండా స్థానిక ఎన్నికలు వెళితే బీసీలు రాష్ట్రంలో అగ్గి రాజేస్తారనీ,సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమరయ్య,చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్కల వలె బీసీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దండెత్తరని హెచ్చరించారు.ఢిల్లీతో కాంగ్రెస్ పోరాడితే దేశంలోని బీసీల అండ కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయకుండా తప్పించుకుంటున్న బిజెపి ని బీసీల దోషిగా చేసే బాధ్యత బీసీ సమాజం తీసుకుంటుందన్నారు.బీసీ ప్రధానిగా నరేంద్ర మోడీ గత11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్నప్ప టికీ బీసీల డిమాండ్లను ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. బిజెపికి బీసీలపై చిత్తశుద్ధిఉంటే డిసెంబరులో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్రంపై పోరాడకుండా స్థానిక ఎన్నికలు వెళ్తే బీసీలకు కాంగ్రెస్ దోషిగా మిగులుతుందని బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై బీసీల తిరుగుబాటు తప్పదన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదనీ, తెలంగాణ ఉద్యమం,ఢిల్లీ రైతు ఉద్యమాల తరహాలో బీసీలు ఉద్యమించి విజయం సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండీళ్ల శ్రీనివాస్,బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా మీడియా ఇంచార్జి కట్కోజుల రమణాచారి,బీసీ సంఘం నాయకులు పోలు శ్రీనివాస్,తడిగొప్పల రవిరాజా, బేర వేణుగోపాల్,మడ్డి వేణుగోపాల్ గౌడ్,ఎండి ఖలీల్,యోగా నందరావు, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ధన్వాడ మండల స్థాయి భగవద్గీత పోటీలు






**ధన్వాడ,నవంబర్21(సూర్యరేఖ)**ధన్వాడ గ్రామంలో వీహెచ్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భక్తమార్కాండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో పాఠశాల,కళాశాల విద్యార్థులకు మండల స్థాయి భగవద్గీత పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగింది. దాదాపుగా అన్ని పాఠశాలల విద్యార్థులు చాలా రాగయుక్తంగా ఎంతో భావయుక్తంగా భగవద్గీత శ్లోక పఠనం ఆలపించారు.ఈ పోటీలో ఉన్నత స్థాయిలో శ్రీసాయి సరస్వతీ విద్యామందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి బహుమతి జి.నాగచైగన్య రెండవ బహుమతి వై.నిహారిక గెలుపొందారు. అదేవిధంగా మాధ్యమిక స్థాయిలో ప్రధమ, ద్వితీయ బహుమతులు మదశ్విని,సి.కీర్తి గెలుపొందారు. అదే విధంగా ప్రాథమిక స్థాయిలో ప్రథమ,ద్వితీయ బహుమతులు శ్రీనిధి,వర్షిణి గెలుపొందారు.ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా ఎం.సుదర్శన్(రిటైర్డ్ హెచ్ఎం), శివప్రసాద్ (ఆర్ఎస్ఎస్),మంగలి నర్శిములు(తెలుగు టీచర్) మంగలి సత్యనారాయణ వ్యవహరించారు. గెలుపొందిన విద్యార్థులకు మారాఠి నారాయణ (నారాయణపేట విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యాక్షులు) జుట్ల సుదర్శన్(హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు) కెంచె భాస్కర్,కుమ్మరి కురుమన్న కావలి రవికుమార్( ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ) విజయ భార్గవ్,గౌరి శంకర్,వీరేష్ గౌడ్,మొల్కమోళ్ళ బాలక్రిష్ణగౌడ్,జుట్ల కళ్యాణ్, బోడ కురుమూర్తి బహుమతి ప్రధానోత్సవం చేశారు.

# వందేమాతరం స్ఫూర్తి మరువలేనిది

**దేశభక్తిని చాటిన వందేమాతరం..**
**బీజేపీ నాయకులు అక్కెం మల్లేశ్‌యాదవ్**



**రాజేంద్రనగర్,నవంబర్21(సూర్యరేఖ)** 150 ఏళ్ల వందేమాతరం స్ఫూర్తి మరులేనిదని,వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని బీజేపీ నాయకులు అక్కెం మల్లేశ్‌యాదవ్ అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల వార్షికోత్సవ వేడుకలను జరుపుకోవడాన్ని అభినందించారు. మైలార్ దేవ్ పల్లిలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 120 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా అక్కెం మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మ రాజు నర్సింహ,వల్లూరి శ్రీనివాస్,శ్రీను,రామారావు సీనియర్ నాయకుడు అక్కెం శివకుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.ఈ ఉత్సవం దేశవ్యాప్తంగా జరుగుతున్న 150 ఏళ్ల వందేమాతరం సంబరాల్లో భాగంగా ఆనందంగా నిర్వహించారు.విద్యార్థుల భాగస్వామ్యం దేశభక్తి స్ఫూర్తిని పెంచడంలో ముఖ్యపాత్ర పోషించిందని గుర్తు చేశారు. నాయకులు సమిష్టిగా పాల్గొనడం ద్వారా స్థానికంగా కూడా చారిత్రక ఉత్సవానికి ప్రత్యేకతనిచ్చారు.విద్యార్థుల పరిశ్రమతో దేశభక్తికి ఊతమిచ్చే కార్యక్రమంగా నిలిచిందని వివరించారు.దేశవ్యాప్తంగా కొత్తతరం యువతకు వందేమాతరం ధ్వని పరిచయం చేయడంలో భాగంగా నిర్వహించారు.ఈ వేడుక ద్వారా వందేమాతరం గేయం దేశ స్ఫూర్తికి ప్రతీకగా కొత్త తరానికి,సమాజానికీ విశిష్ట స్ఫూర్తినిచ్చిందని వివరించారు.

## పోలీస్ స్టేషన్ తనకి చేసిన డిఎస్పి



**నాగల్ గిద్ద,నవంబర్21(సూర్యరేఖ)**మండల కేంద్రమైన నాగల్ గిద్ద పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకటరెడ్డి తనకి చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని పళ్ళు రికార్డులను పరిశీలించడంతోపాటు కేసు నమోదు వివరాలను స్థానిక ఎస్సై రామకృష్ణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతో పాటు విధుల్లోలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆయన వెంట నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వికలాంగులకు సొంత నిధులతో చంద్రన్న భరోసా..

**ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ..**
**టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**



**కామారెడ్డి,నవంబర్21(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వికలాంగులకు చంద్రన్న భరోసా ఉచిత ట్రై సైకిల్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఇస్రోజివాడి గ్రామానికి చెందిన, కడారి లింగం,కామారెడ్డి హరిజనవాడకు చెందిన రాజువీర్ సింగ్,36 వార్డుకి చెందిన కుమ్మరి సుమలత వికలాంగులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ,పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ అంజయ్య,నిమ్మ విజయ్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు ఊర్దొండ రవి జూలూరి సుధాకర్,చాట్ల వంశీ,పంపరి శ్రీనివాస్ పిడుగు మమత సాయిబాబా,శంకర్ రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్ సబ్బాని హరికృష్ణ,రంగ రమేష్, నవీన్,యూత్ నాయకులు ఇమ్రాన్ బల్ల శ్రీనివాస్, కిరణ్,నర్సుల మహేష్,మున్నా శశి,గౌస్,శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగింతలు,అరాచకాలతో బారాస సాధించేది ఏమీ లేదు..

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు**
**గీరెడ్డి మహేందర్ రెడ్డి**



**కామారెడ్డి,నవంబర్21(సూర్యరేఖ)** రాష్ట్ర మంత్రి,గిరిజన బిడ్డ సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రామారెడ్డి మండల కేంద్రంలో కాన్వాయ్ ని అడ్డుకొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు.ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను నిర్వహిస్తున్నామని,రైతులకు రూ.2లక్షల రుణమాఫీ,సకాలంలో వరి కొనుగోలు, ఖాతాలో డబ్బులు వేయడం,సన్నాలకు రూ.500 బోనస్,పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న ప్రజా ప్రభుత్వానికి సూచనలు,సలహాలు ఇస్తూ ప్రజల పక్షాన నిలబడవలసిన ప్రతిపక్ష నాయకులు, తమ స్వలాభం కోసం,దొరల దృష్టిలో పడడానికి ఇలాంటి దుర్చర్లకు పాల్పడితే,రాజకీయంగా నష్టపోతారని ప్రజల్లో ఆదరణ కరువు అవుతుందని పేర్కొన్నారు.కేటీఆర్ మీ శ్రేణులకు సరైన సలహాలు సూచనలు ఇవ్వండి.కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు వినతి పత్రాలను అందజేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచిస్తే, వారిని ఎవరైనా అడ్డుకున్నారా ఇలాంటి దుశ్చర్యలను ఇకనైనా మానుకొని,ప్రజలకు,ప్రజా అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామని తెలిపారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును ఇకనైనా గౌరవించి అసత్యాలను, అబద్దాలను మానుకోండి.ప్రజల కోసం మీ ప్రతిపక్షపాత్రను పోషించి,ప్రజా ప్రభుత్వంలో ప్రజాభివృద్ధికి సహకరించండి.అడ్డగింతలు, అరాచకాలతో బిఆర్ఎస్ సాధించేదేమీ లేదన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ





**జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,నవంబర్21(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవతో పని చేయడం జరుగుతుందని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గతుకుల రోడ్లకు మరమ్మతులు చేయాలని,యుద్ధ ప్రాతిపదికగా మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు.శుక్రవారం అత్తాపూర్ డివిజన్లో పెండింగ్ లో ఉన్న రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులను ఆదేశించారు.ఇందుకోసం తక్షణమే రూ.44 లక్షలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్లో ప్రత్యేకించి అత్తాపూర్ డివిజన్ లో బ్రతుకుల రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని,కొత్త రోడ్ల నిర్మాణానికి సహకరించాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ ,బీజేపీ నాయకులు వై.శ్రీధర్, మోంద్ర కొమరయ్య,టీడీపీ సీనియర్ నాయకులు మ్యాడం రామేశ్వరరావు తదితరులు జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా నిధులను విడుదల చేయాలని వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు శుక్రవారం న్యూఫ్రెండ్స్ కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన కొత్త రోడ్డు నిర్మాణానికి అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ సులిగే వెంకటేష్,శ్రీపాల్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పది కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక





**ఖమ్మంజిల్లా,నవంబర్21(సూర్యరేఖ)** పెనుబల్లి మండలం-ఎరుగట్ల గ్రామంకు చెందిన10 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ నాయకులు కరీముల్లా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరందరికీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బట్టి,మంత్రివర్యులు తుమ్మల పొంగులేటి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నేతృత్వంలో అభివృద్ధి చూసి అందరు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని పంచాయతీ గ్రామాల్లో సర్పంచ్,ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ విజయంతో గెలవటం ఖాయం అని తెలియజేసిన..డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వివరాలు పరిమి శ్రీను,కొత్తపల్లి వీరయ్య,రావూరి పెద్ద పుల్లారావు, మోదుగు కృష్ణ,పరిమి మహేష్ మరియు మహిళలు చేరారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నేడు రాజేంద్రనగర్,శివరాంపల్లి,గగన్ పహాడ్,కిస్మత్ పూర్,హిమాయత్ సాగర్,లలో విద్యుత్ సరఫరా నిలిపివేత


**రాజేంద్రనగర్/బండ్లగూడ,నవంబర్ 21(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పరపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ మరమ్మత్రా నిమిత్తం శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.సెక్షన్ పరిధిలోని గోల్డెన్ హైట్స్ కాలని,హ్యాపీ హోమ్స్ కాలనీ,సత్సంగ్,జన చైతన్య ఫేస్ 1,2,3,4, డైరీ ఫారం,జనచైతన్య ఫేస్ 3,4 ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**-శివరాంపల్లిలో..**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ,హసన్ నగర్,ఎన్టీఆర్ నగర్ ప్రాంతాలలో శనివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం రెండున్నర వరకు,శ్రీదేవికాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11గంటల నుండి11:30 వరకు శ్రీదేవి కాలనీ,వీకర్ సెక్షన్ కాలనీ, యూనివర్సిటీ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.

**కిస్మత్పూర్ లో..**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ తెలిపారు.ఈ ఫీడర్ పరిధిలోని ఆర్మీ నిర్మాణ,ట్రంప్ విల్లా,సాయిబాబా కాలనీ,డిఫెన్స్ కాలనీ,రామ్ కి విల్లా,ఖాదర్ ఎన్క్లైవ్, 11గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు డాన్ బెస్కో పీటర్ పరిధిలో మీ చల్ కాలనీ, వినాయక నగర్,డిడి కాలనీ,కాళీ మందిర్, ఎన్ఎఫ్సీ కాలనీ ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ అభ్యుదయ నగర్ అరుణోదయ జిఆర్ నగర్, మాచన్పల్లి ఎంక్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎంత రాయానికి సహకరించాలని ఆయన కోరారు.



**-హిమాయత్ సాగర్ లో..**

హిమాయత్ సాగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం శనివారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఖాళీ మందిర్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఇండస్ వ్యాలీ సంజయ్ గాంధీనగర్ భవానికాలనీ బైరాగి గూడ శివ సాయినగర్ సుబ్రహ్మణ్యకాలనీ రంగా రెడ్డికాలనీ, దత్తాత్రేయకాలనీ,వాల్మీకి ఆశ్రమం శివపురి గంధంగూడ,ప్రాంతాలు గంధంగూడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన హిమాయత్ సాగర్,గంధంగూడ,వెస్ట్ ఎండ్ కాలనీ,శాంతినగర్, లక్ష్మీనగర్,హైదర్ షాకోట్ గ్రామం,మాధవినగర్ లీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మాధవినగర్,కపిల్ నగర్, ఫోర్ట్ వ్యూఅపార్ట్మెంట్,లలో మధ్యాహ్నం రెండు గంటల నుండి 2:30 వరకు,స్నేహిత హిల్స్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి రెండున్నర వరకు స్నేహిత హిల్స్ ఫేస్1,2, ఇండియన్ పబ్లిక్ స్కూల్,రాయల్ ఓక్ ఫర్నిచర్,బ్రాడ్ వేహోటల్, మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడున్నర గంటల వరకు భాగ్యనగర్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన నర్సారెడ్డికాలనీ,రాధానగర్ ఫేస్-2,కేకే కన్వెన్షన్, హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వెంకటేశ్వరకాలనీ,డైమండ్ వ్యాలీ, ప్రస్తావనగర్,తిరుమల గార్డెన్,రాధా రియాప్స్, ఫేస్ -2,పావని హార్మోని విల్లా, సాయిశక్తి అపార్ట్మెంట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాణిలు వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు

**గగన్ పహాడ్ లో..**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమత్ల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.సెక్షన్ పరిధిలోని పద్మశాలిపురం లీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మధుబన్ కాలని, పద్మశాలి పురం,ఆప్కో కాలనీ,గాయత్రి స్కూల్, వివేకానంద విగ్రహం ప్రాంతం,శాతం రాయి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శాతంరాయి గ్రామం జిల్లాలో ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్తు వినియోగదారులు ఎంత రాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## రెండున్నర లక్షల బంగారు ఆభరణాలు దొరకగా నిజాయితీ చాటుకున్న విద్యార్థిని సన్మానించిన గంటారెడ్డి తిరుపతి రెడ్డి



**రామాయంపేట,నవంబర్21(సూర్యరేఖ)**పాఠశాల దశ నుంచే మంచితనాన్ని అలవాటు చేసుకుంటేనే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా నిలుస్తామని మరోసారి ఉదాహరణ ప్రాయంగా నిరూపించిన సంఘటన రామాయంపేట పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో చోటుచేసుకుంది.అక్కడ చదువుతున్న ఆరో తరగతి విద్యార్థి హర్షిత్‌కి మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఒక పేరెంట్‌కు చెందిన సుమారు రెండున్నర లక్షల విలువైన బంగారు ఆభరణాలు కనిపించాయి.అవి తనవి కాదనే విషయం గ్రహించిన హర్షిత్,ఎలాంటి ఆశలు లేకుండా తక్షణమే వాటిని పాఠశాల అధ్యాపకులకు అప్పగించడం ద్వారా అరుదైన నిజాయితీకి నిదర్శనంగా నిలిచాడు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి గురువారం పాఠశాలను సందర్శించి హర్షిత్‌కు శాలువాకప్పి సన్మానం చేశారు. విద్యార్థిలో ఉన్న నిజాయితీ,విలువలు,మంచితనాన్ని ప్రశంసిస్తూ ఆయన మాట్లాడారు.”పాఠశాల దశ నుంచే మంచి అలవాట్లు అలవాటు చేసుకుంటే జీవితాంతం నిష్కళంకంగా నిలబడవచ్చు.మనవి కాని వస్తువులను ఆశపడకూడదు.చదువులో శ్రద్ధ పెట్టి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి.మీలాంటి విద్యార్థులు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు గర్వకారణం అవుతారు”అని కంటారెడ్డి తిరుపతి రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు,మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.నిజాయితీకి ప్రతీకగా నిలిచిన చిన్నారి హర్షిత్‌పై పలువురు ప్రశంసలు కురిపించారు.


## రోడ్డువెడల్పు వివాదం..

**బిజెపి నాయకుడు కొయ్యల ఏమాజి నుంచి కమిషనర్‌కు వినతిపత్రం..**




**బెల్లంపల్లి,నవంబర్21 (సూర్యరేఖ)** శిశుమందిర్ రోడ్డు విస్తరణ కారణంగా ఇండ్లు, వ్యాపారాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిన బాధితులకు న్యాయం చేయాలని బిజెపి నాయకుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. బుధవారం బాధితులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తరువాత మున్సిపల్ కమిషనర్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. అవసరానికి మించి 60 ఫీట్లు రోడ్డు వెడల్పు చేయడం వల్ల పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం రోడ్డును 40 ఫీట్లకు మాత్రమే విస్తరించాల్సిందిగా కోరారు.ఆస్తులు కోల్పోతున్న బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని,చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని,పూర్తిగా ఇండ్లు పోతున్న వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని ఏమాజి డిమాండ్ చేశారు.దీంతో పాటు ప్రోక్లైన్‌లతో ఇళ్ల కూల్చివేతలు నిలిపివేయాలని, ప్రజల అభిప్రాయాన్ని తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, పులగం తిరుపతి, గోవర్ధన్,శ్రవణ్ కుమార్,కల్లేపల్లి నవీన్ కుమార్, వ్యాపారులు,బాధితులు మహిళలు పాల్గొన్నారు

## లీలా గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం..



**రామాయంపేట,నవంబర్ 21(సూర్యరేఖ)** రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సలహాలు ఇచ్చారు. బీపి షుగర్ థైరాయిడ్ తదితర వ్యాధులకు సంబంధించిన రోగులకు తగిన పరీక్షలు చేసి మోహన్ నాయక్ ఉచితంగా మందులను అందించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 450 మందికి పైగా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు.మా గ్రామానికి వచ్చి మా ఆరోగ్య సమస్యలు తెలుసుకొని మందులు ఇచ్చినందుకు గ్రామస్తులు మోహన్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,లీలా గ్రూప్ సభ్యులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నయనతారకు మాత్రమే ఎలా సాధ్యం!

హీరోయిన్ గా కెరీర్ మొదలుపెట్టి 22 సంవత్సరాల తర్వాత కూడా చేతి నిండా సినిమాలు అది కూడా కథానాయికగానే అంటే ఆశ్చర్యం కాదు షాక్ కలిగించే విషయం. నయనతార ఎందుకు లేడీ సూపర్ స్టార్ అయ్యిందో అర్థం చేసుకోవాలంటే తన డిమాండ్ చూస్తే సరి. ప్రస్తుతం తన నుంచి రాబోతున్నవి ఒకటి రెండు కాదు ఏకంగా తొమ్మిది చిత్రాలున్నాయి. ఇంకా కొత్తవి సైన్ చేయడానికి కాల్ షీట్లు లేక వెయిటింగ్ లో పెట్టింది. ఇటీవలే బాలకృష్ణ, దర్శకుడు గోపిచంద్ మలినేని కాంబోలో తెరకెక్కబోయే పీరియాడిక్ యాక్షన్ గ్రాండియర్ లో తననే తీసుకున్న సంగతి తెలిసిందే. నాలుగోసారి బాలయ్యతో జట్టు కట్టడం పట్ల ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. చిరంజీవితో చేసిన మన శంకరవరప్రసాద్ గారు జనవరి సంక్రాంతికి విడుదల కానుంది. యష్ టాక్సిక్ ఇప్పటికే సగ భాగం షూటింగ్ పూర్తి చేసుకుని మార్చి రిలీజ్ కు సిద్ధమవుతోంది. వంద కోట్ల బడ్జెట్ తో సుందర్ సి తీస్తున్న మూకుతి అమ్మన్ 2 (అమ్మోరు తల్లి సీక్వెల్) ని కేవలం తన పేరు మీదే బిజినెస్ చేస్తున్నారు. సగం ఓటిటి హక్కుల ద్వారానే రికవర్ అయిపోతుందట. ఇవి కాకుండా డియర్ స్టూడెంట్స్ – పాట్రియాట్ అనే మలయాళం మూవీస్ తో పాటు మన్నన్ గట్టి సిన్స్ 1960, హాయ్, రక్కయి అనే తమిళ సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయ్. ఇవన్నీ 2026లోనే థియేటర్ ప్రేక్షకులను పలకరిస్తాయి. ఒకపక్క శ్రీలీల, రష్మిక మందన్న లాంటి యంగ్ హీరోయిన్స్ దూసుకుపోతున్న టైంలోనూ నయనతార ఇంత డిమాండ్ లో ఉండటం విశేషం.

## మహాలక్ష్మిగా అలరిస్తా..

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన సినిమా 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న దీనికి మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మీడియాతో ముచ్చటించింది. 'కాంత' సినిమాలోని నా పర్ఫార్మెన్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు నటిగా నాలో ఉన్న పొటెన్షియల్ చూశారు. చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇది ఆరంభం మాత్రమే. ఇందులో నేను మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను కాలేజ్ గోయింగ్ గర్ల్. హీరో సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. కథలో నా క్యారెక్టర్ చాలా ఇంపార్టెంట్. ఈ క్యారెక్టర్ ఆడియన్స్ గుర్తుపెట్టుకునేలా ఉంటుంది. అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్‌కి వచ్చినప్పుడు ఇక్కడ అభిమానుల అభిమానం చూసిన తర్వాత ఒక స్టార్‌ని ఎంత గొప్పగా ఆరాధిస్తారో, ప్రేమిస్తారో ప్రత్యక్షంగా చూశాను. అది నిజంగా చాలా గొప్ప ఎమోషన్. ఎలాంటి రిలేషన్ లేకుండా, పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారు అనిపించేది. దర్శకుడు ఈ కథ చెప్పిన తర్వాత ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది. ఉపేంద్రతో ఒక కాంబినేషన్ సీన్ ఉంది. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉండబోతుంది. 'నువ్వుంటే చాలు, చిన్ని గుండెలో' పాటలు.. ప్రేమలో ఉన్న గొప్ప ఎమోషన్‌ని చూపించాయి. రామ్‌తో నటించడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్.





## మీరు చీకట్లోనే బతకండి


బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా దంపతులపై రూ. 60 కోట్ల మోసం కేసు నమోదైన విషయం తెలిసిందే. దీపక్ కోఠారీ అనే వ్యాపారవేత్త ఫిర్యాదు మేరకు జూహు పోలీస్ స్టేషన్‌లో వారిపై కేసు రిజిస్టర్ చేశారు. ఈనేపథ్యంలో.. శిల్పాశెట్టి సోషల్ మీడియాకు కాస్త దూరంగా ఉంటూ.. అధ్యాత్మి పాదయాత్రలో పాల్గొంది. దీంతో శిల్పాశెట్టిపై ఎన్నో విమర్శలు వచ్చాయి. 'కేసులు ఉన్నోళ్లు ఇప్పుడు పాదయాత్రలు చేసి ఇమేజ్ క్లీన్ చేసుకుంటున్నారా?' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఈ దంపతులను ఏకిపారేస్తున్నారు. గత కొద్ది కాలంగా ఈ సంఘటనపై పలు వార్తలు వస్తుండటంతో.. నెటిజన్లు విమర్శలు చేయడం మొదలెట్టారు. ఈక్రమంలో.. తాజాగా, ఈ విషయంపై శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా స్పందించి స్ట్రాంగ్‌గా ఇచ్చిపడేశారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా ఓ పోస్ట్ పెట్టారు. "చీకట్లోనే బతకాలనుకునేవాళ్లు ఎప్పటికీ ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ట్రోల్ చేస్తూ జీవితం గడపాలనుకునేవాళ్లు ఒకరోజు తెలుసుకుంటారు. ఆరోపణలు అంటే సత్యం కాదు. సనాతన ధర్మానికి నిలబడటం మీకు ఇబ్బంది కలిగిస్తే సమస్య మీలోనే ఉంది. చట్టం తన పని చేస్తుంది. స్క్రీన్‌షాట్‌లు తీసుకుని పోస్ట్‌లు పెట్టుకుంటూ జీవితం గడపండి" అని రాసుకొచ్చాడు. దీంతో ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. తప్పులు చేయడం ఎందుకు.. మాటలు పడటం ఎందుకు మళ్లీ జనాలను తిట్టడం ఎందుకని అంటున్నారు. అలాగే చేసే తప్పులన్నీ చేస్తూ సమర్థించుకోవడం ఒకటని మండిపడుతున్నారు.


## ఆ రోజే రెబల్ సాంగ్ రిలీజ్..

డార్లింగ్ ప్రభాస్ వరుస సినిమాలు చేస్తున్నాడు. హను రాఘవపూడితో 'ఫౌజీ', సందీప్‌రెడ్డి వంగాతో 'స్పిరిట్', నాగ్ అశ్విన్‌తో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, ప్రశాంత్ నీల్‌తో 'సలార్ 2', మారుతితో 'ది రాజాసాబ్' సినిమాలు చేసుకుంటూ పోతున్నాడు. వీటిలో ది రాజాసాబ్ ఈ ఏడాది డిసెంబర్‌లో రిలీజవుతుందని మొదట్లో ప్రకటించారు. కానీ, పలు కారణాల రీత్యా దాన్ని వాయిదా వేశారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 9న విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ది రాజాసాబ్ నుంచి ఇప్పటివరకు టీజర్, ట్రైలర్ మాత్రమే చూశారు. ఇప్పుడు ఫస్ట్ సాంగ్ రాబోతుందని అప్‌డేట్ వదిలారు. నవంబర్ 23న రెబల్ సాంగ్ రిలీజ్ కానుందని సోషల్ మీడియాలో వెల్లడించారు

**విజిల్ కొట్టించేలా..**

ఈ పాట మీతో విజిల్ కొట్టించేలా ఉంటుందంటూ ప్రభాస్ పోస్టర్ కూడా షేర్ చేశారు. అందులో ప్రభాస్ ఫుల్ ఎనర్జీతో అదిరిపోయే స్టెప్పులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. దీంతో ఈ పాట కోసం అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ది రాజా సాబ్ మూవీ విషయానికి వస్తే ఇందులో నిధి అగర్వాల్, మాళవికా మోహన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నాడు.





## క్లైమాక్స్ చూసి షాక్ అవుతారు

అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటించిన సినిమా 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నేడు (శుక్రవారం) వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'హీరో అఖిల్ బాగా నటించాడు, తేజస్వినీ మన పొరుగు అమ్మాయి అనేంత సహజంగా ఉంది. డైరెక్టర్ సాయిలును చూసినప్పుడు అతనిలో నిజాయితీ కనిపించింది. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే ప్రతి షాట్ కొత్తగా అనిపించింది. నేను చాలా దారుణాలు విన్నాను. కానీ వీళ్లు వచ్చి సినిమా క్లైమాక్స్ గురించి చెప్పినప్పుడు షాక్ అయ్యాను. నాలాగే ప్రేక్షకులూ షాక్ అవుతారు' అని తెలిపారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,